ప్రజాశక్తి

శుక్రవారం 5 జనవరి 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

విజయవాడ, మచిలీపట్నంలలో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

ప్రభుత్వ దమనకాండపై అంగన్వాడీల నిరసన

మున్సిపల్ సమ్మె విచ్ఛిన్నానికి యత్నం

సమ్మెను విచ్ఛిన్నం చేయాలని అధికారులు పోటీ కార్మికులను రంగంలోకి దింపి అడపాదడపా పారిశుధ్య పని చేయిస్తుండడంపై మునిసిపల్ కార్మికులు భగ్గుమంటున్నారు. ఎక్కడికక్కడ పోటీ కార్మికులను అడ్డుకుంటున్నారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెను సహృదయంతో అధికారులు, పోటీ కార్మికులు అర్థం చేసుకోవాలని, అందరూ సహకరించాలని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోకుండా పనిలోకి దిగడం భావ్యం కాదని అంటున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడలోని 3, 4, 12, 17, 18, 20, 54, 64 డివిజన్లలో పోటీ కార్మికులను మునిసిపల్ కార్మికులు నిలువరించారు. ఈ క్రమంలో కార్మికులపై విఎంసి అధికారులు, పోలీసుల బెదిరింపులు ఎక్కువయ్యాయి. కృష్ణలంక రాణిగారితో సమ్మెలో ఉన్న మున్సిపల్ కార్మికురాలు మరియమ్మపైకి క్లాప్ ఆటో డ్రైవర్ అత్యుత్సాహంతో వాహనం పోనివ్వడంతో గాయపడింది.

(పూర్తి వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)

ప్చ్...పంట నష్టం తేల్చేశారు !

- తుది జాబితాలో తగ్గిన పంట నష్టం విలువ
- ప్రాథమిక అంచనా పరిహారం రూ.141.56 కోట్లు
- ఇన్పుట్ సబ్సిడీ ప్రతిపాదన రూ.99.90 కోట్లు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

మిచౌంగ్ తుపాను కారణంగా జిల్లాలో వివిధ పంటలకు వాటిల్లిన నష్టంపై తుది నివేదిక సిద్ధమైంది. ప్రాథమిక అంచనాలతో పోలిస్తే ఇన్పుట్ సబ్సిడీకి ప్రతిపాదించిన నివేదికలో నష్టం విలువ గణనీయంగా తగ్గింది. ప్రాథమిక అంచనాల్లో 2,06,234.60 ఎకరాల విస్తీర్ణంలోని పంటలకు రూ.141.56 కోట్ల నష్టం వాటిల్లినట్లు తేల్చారు. అయితే ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లింపునకు 33 శాతానికిపైగా నష్టం వాటిల్లిన పంటల వివరాలనే పరిగణలోకి తీసుకోవడం, ఒక్కో రైతుకు ఇన్పుట్ సబ్సిడీని రెండు హెక్టార్లకు (5 ఎకరాలకు) మాత్రమే పరిమితం చేయడం తదితర కారణాలతో తుది నివేదికలో 60,851.93 ఎకరాలకు సంబంధించి రూ.41.65 కోట్ల మేర ఇన్పుట్ సబ్సిడీ తగ్గిపోయింది. 1,45,382.67 ఎకరాల్లో వివిధ పంటలకు వాటిల్లిన నష్టానికిగానూ 92,318 మంది రైతులకు రూ.99 కోట్ల 90 లక్షల 44 వేలు ఇన్పుట్ సబ్సిడీ నిమిత్తం జిల్లా అధికారులు ప్రభుత్వానికి తుది నివేదిక అందించారు. తాజాగా ధాన్యం సేకరణలో కొత్త నిబంధనలు తీసుకురావడం రైతులకు సమస్యగా మారింది.

ప్రకృతి వైపరీత్యాల్లో నష్టపోయిన వివిధ పంటలకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాల్సి ఉంది. వరి, వేరుశనగ, పత్తి పంటలకు హెక్టారుకు (2.50 ఎకరాలకు) రూ.117 వేల చొప్పున, మొక్కజొన్నకు రూ.12,500 చొప్పున, మినుముకు రూ.10 వేల చొప్పున ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించాలి. ఈనేపథ్యంలోనే 1,42,766.96 ఎకరాల్లో వరికి రూ.98 కోట్లా 22 లక్షల ఒక వెయ్యి, 414.39 ఎకరాల్లో మొక్కజొన్నకు రూ.20 లక్షల 96 వేల చొప్పున, 143.31 ఎకరాల్లో మినుముకు రూ.5 లక్షల 8 వేలు, 1,683.46 ఎకరాల్లో వేరుశనగ పంటకు రూ.కోటీ 15 లక్షల 82 వేల చొప్పున, 373.25 ఎకరాల్లో పత్తికి రూ.25 లక్షల 76 వేల చొప్పున ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని జిల్లా అధికారులు నివేదిక పంపారు.

వేలిముద్ర వేస్తేనే ధాన్యం కొనుగోలు

ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం కొత్త నిబంధనలను తీసుకువచ్చింది. ఈ క్రాప్ నమోదైన రైతు, భూ యజమాని రైతు భరోసా కేంద్రానికి వెళ్లి వేలిముద్ర వేసిన వారి ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాలని బుధవారం ఆదేశాలు జారీ చేసింది. ఇది జిల్లాలో ధాన్యం విక్రయించే రైతులు, కౌలు రైతులకు సమస్యగా మారింది. విద్య, ఉపాధి అవకాశాలను వెతుక్కుంటూ విదేశాలకు, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేరు మీద ఉన్న వ్యవసాయ భూముల్లో సాగుచేసిన పంటలను ఎలా విక్రయించాలో తెలియని పరిస్థితి నెలకొంది. నూతనంగా తీసుకు వచ్చిన ఈ నిబంధన రైస్‌మిల్లర్లకు వరంగా మారింది. ఆర్‌బికెల ద్వారా విక్రయించడానికి అవకాశం లేని ధాన్యానికి రైసు మిల్లర్లు మద్దతు ధరలో భారీగా కోత పెడుతున్నారు. 75 కిలోల బస్తాకు రూ.250 వరకు ధరలో కోతపెడుతున్నారని రైతులు వాపోతున్నారు.

పక్కా ప్లాన్‌లోనే దాడి!

- ఎంపి కేశినేని నాని తీరుపై టిడిపి శ్రేణుల ఆగ్రహం
- పార్టీ కార్యాలయంలో బీభత్సంపై నోరుమెదపని అధిష్టానం

ప్రజాశక్తి - తిరువూరు : శాంతియుతంగా జరగాల్సిన టిడిపి తిరువూరు నియోజకవర్గ సమావేశాన్ని విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) పక్కాప్లాన్‌తోనే చెడగొట్టారని స్థానికంగా ఉన్న ఆ పార్టీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈనెల 7వ తేదీన తిరువూరులో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను కేశినేని చిన్నికి అధిష్టానం అప్పగించిందన్న ఉక్రోషంతోనే బుధవారం తన సొంత పార్టీ నేతలపైనే దాడులకు పాల్పడ్డారని ఆ పార్టీ శ్రేణులు అంచనా వేస్తున్నాయి. చిన్నిని అడ్డుకోవడమే కాకుండా తన అనుచరులతో ఆయనపైన, ఆయన అనుయాయులపై, చివరకు పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎస్.దేవదత్తుపై నాని దాడులు చేయించారని చెబుతున్నారు. దేవదత్తుపై కుర్చీలు విసిరేయటం, దాడులకు పాల్పడడం, ఏం బాధ్యత ఉందని చిన్ని ఇక్కడికి వచ్చాడని ప్రశ్నించడం, "దత్తును నీవు అన్‌ఫిట్, పనికిరావు, బయటకు వెళ్లు" అని అనడం ఎంపి అహంకారానికి నిదర్శనమని ఆ పార్టీ శ్రేణులు విమర్శిస్తున్నాయి. పెద్దఎత్తున హాజరైన కార్యకర్తలు, అభిమానులు అసహ్యించుకునే విధంగా నాని వ్యవహరించారని పలువురు సీనియర్ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. కేశినేని చిన్నిపై దాడులు చేయించటానికి విజయవాడ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో తన కంటూ బలమైన అనుచరులు లేకపోవటంతోనే ఎస్‌సి నియోజకవర్గమైన తిరువూరును ఎంపి ఎంపిక చేసుకున్నారని చెబుతున్నారు. టిడిపి కార్యాలయంలో బీభత్సం సృష్టించి పార్టీ పరువును బజారుకీడ్చారని ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమావేశానికి హాజరైన రాష్ట్ర నాయకులు కొనకళ్ల నారాయణరావు, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి అయిన నెట్టెం రఘురాం, మాజీ ఎంఎల్‌ఎ నల్లగట్ల స్వమిదాస్ దాడులను నివారించకుండా పార్టీ కార్యాలయం రూమ్‌కే పరిమితం కావడం చూస్తుంటే నానికి వారు అండగా ఉన్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. వారు కార్యాలయం నుండి బయటకు వచ్చి ఏదైనా ఉంటే తర్వాత మాట్లాడుకుందాం, ముందు సమావేశం సజావుగా జరుపుకుందామని కూడా నానితో అనలేకపోయారని, చివరకు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి దేవదత్తు వచ్చి ఆందోళన చేయొద్దని దండం పెట్టినా ఆగకుండా ఆయనపైనే కుర్చీలు విసిరేసి దాడికి ప్రయత్నించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి గొడవకు తాను ఏడాది నుండి ఎదురుచూస్తున్నానని, అది తిరువూరులో ఎట్టకేలకు నెరవేరిందని ఎంపీ చెప్పడం నాని రౌడీ నాయకుడు లక్షణంగా కనిపిస్తోందని విమర్శిస్తున్నారు. ఇటువంటి గొడవలు సష్టిస్తే దేవదత్తు భయపడి ఇన్చార్జి బాధ్యతల నుండి తప్పుకుంటారని, అప్పుడు తనకే టికెట్ వస్తుందని నల్లగట్ల స్వామిదాస్ కూడా మిన్నకుండిపోయి ఎంపికి కొమ్ముకాశారని, తద్వారా దాడులకు పరోక్ష సహకారం అందించారని స్థానిక టిడిపి శ్రేణులు ఆరోపిస్తున్నాయి. రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి, తిరువూరులో మాత్రం స్వామిదాసు ఒడిపోవాలని కొంతమంది (కమ్మ సామాజికవర్గం) తనను మూడుసార్లు ఓడించారని ఓ సమావేశంలో ఆవేదన వ్యక్తంచేసిన స్వామిదాసు ఇప్పుడు దాడులకు పాల్పడిన కొంతమందికి పరోక్షంగా మద్దతుగా నిలిచారని స్థానిక టిడిపి నేతలు విమర్శిస్తున్నారు. పార్టీ అధినాయకత్వం ఎంపి నానిపైన, ఆయన అనుచరులపైన చర్యలు తీసుకోకపోతే తిరువూరులో వరుసగా నాలుగోసారి కూడా పార్టీ ఓడిపోతుందని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.

తిరువూరు టిడిపి కార్యాలయంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితి

కృష్ణా జెసిగా గీతాంజలి శర్మ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్‌గా గీతాంజలి శర్మను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆమె గ్రామ, వార్డు సచివాలయాల అదనపు డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 2020 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన గీతాంజలి శర్మను కష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్‌గా శనివారం బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. ప్రస్తుతం జాయింట్ కలెక్టర్‌గా ఉన్న అపరాజితా సింగ్ సిన్వార్ ఉత్తరప్రదేశ్ క్యాడర్‌కు బదిలీ అయ్యారు. 2022 నవంబర్ 28న జెసిగా బాధ్యతలు చేపట్టిన అపరాజిత సింగ్ సుమారు 13 నెలలపాటు కష్ణాజిల్లాలో విధులు నిర్వర్తించారు.

సెంట్రల్‌లో పొలిటికల్ హీట్

- వెలంపల్లి వర్సెస్ బొండా ఉమా
- అలక వీడని మల్లాది

ప్రజాశక్తి-విజయవాడ : సెంట్రల్ నియోజకవర్గంలో పొలిటికల్ హీట్ పెరిగింది. అటు వైసిపిలోను, ఇటు టిడిపితోనూ రెండు విధాలుగా రాజకీయ వ్యవహారాలు నడుస్తున్నాయి. అక్కడ చెల్లని కాసు...ఇక్కడెలా చెల్లుతాడనే రీతిలో వైసిపి సెంట్రల్ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన ఎంఎల్‌ఎ వెలంపల్లి శ్రీనివాసరావునుద్దేశించి మాజీ ఎమ్మెల్యే, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు చేసిన వ్యాఖ్యలపై కౌంటర్ వచ్చింది. బొండా ఉమా వ్యాఖ్యలపై వెల్లంపల్లి గురువారం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పటి నుంచి బొండాకు కౌంట్‌డౌన్ మొదలైందన్నారు. "ఉమా వ్యవహారం ఇప్పటి వరకు ఒక లెక్క, ఇక నుంచి మరో లెక్క, సెంట్రల్‌లో అతని ఆటలు సాగవు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు సౌమ్యుడు అయినందున ఉమా ఆటలు సాగాయి, కానీ నేను, ఎంఎల్‌ఎ విష్ణు కలిసి పని చేసి ఆయన ఆటలు సాగనివ్వం" అని వెలంపల్లి వ్యాఖ్యానించారు. మరోవైపు ఎంఎల్‌ఎ విష్ణును వెల్లంపల్లి కలిసినా ఆయన మౌనం వీడనట్లు తెలిసింది. నియోజకవర్గంలోని కార్పొరేటర్లు వెలంపల్లిని వ్యతిరేకిస్తున్నట్లు, అవసరమైతే తామంతా సైలెంట్‌గా ఉంటామని హెచ్చరిస్తున్నట్లు మల్లాది అనుయాయులు బాహాటంగానే చెబుతున్నారు. మల్లాది పట్ల అధినాయకత్వం వ్యవహరించే తీరు ఆధారంగా సెంట్రల్ నియోజకవర్గంలో వెలంపల్లి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

పోటీ కార్మికులతో పారిశుధ్య పనులు

• ఎక్కడికక్కడ అడ్డుకుంటున్న మున్సిపల్ కార్మికులు • పదో రోజుకు సమ్మె

ప్రజాశక్తి-విజయవాడ: సమ్మెను విచ్ఛిన్నం చేయాలని అధికారులు పోటీ కార్మికులను రంగంలోకి దింపి అడపాదడపా శానిటేషన్ పని చేయిస్తున్న వైనంపై మునిసిపల్ కార్మికులు భగ్గుమంటున్నారు. ఎక్కడికక్కడ పోటీ కార్మికులను మునిసిపల్ కార్మికులు అడ్డుకుంటున్నారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెను సహృదయంతో అధికారులు, పోటీ కార్మికులు అర్థం చేసుకోవాలని, అందరూ సహకరించాలని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోకుండా పనిలోకి దిగడం భావ్యం కాదని యూనియన్ నేతలు, కార్మికులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. విజయవాడలోని 3, 4, 12, 17, 18, 20, 54, 64 డివిజన్లలో పోటీ కార్మికులను మునిసిపల్ కార్మికులు నిలువరించారు. ఈ క్రమంలో కార్మికులపై విఎంసి అధికారులు, పోలీసుల బెదిరింపులు ఎక్కువయ్యాయి. మునిసిపల్ కార్మికుల సమ్మె గురువారం నాటికి పదో రోజుకు చేరింది. విజయవాడ వ్యాప్తంగా వేలాది మంది కార్మికులు హాజరై సమ్మెలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమానికి యూనియన్ నగర అధ్యక్షులు ఎస్.జ్యోతిబాస్ అధ్యక్షత వహించగా సిఐటియు రాష్ట్ర నాయకులు చిగురుపాటి బాబూరావు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ, కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందని దుయ్యబట్టారు. పోటీ కార్మికులను పెట్టి, డివిజన్లలో మునిసిపల్ కార్మికులపై దాడులు చేయిస్తూ, సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న ప్రభుత్వ కుయుక్తులు సాగవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి

విజయవాడ ధర్నా చౌక్‌లో మున్సిపల్ కార్మికులు

ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు, సిఐటియు నాయకులు ఇవినారాయణ, కె దుర్గారావు, టి ప్రవీణ్, యూనియన్ నాయకులు టి తిరుపతమ్మ, మార్తమ్మ, గార్లపాటి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామ పట్టణంలో మున్సిపల్ కార్మికులు సమ్మెలో ఉండగా మునిసిపల్ అధికారులు గురువారం రాత్రి సమయంలో లక్ష్మీ ప్రసన్న థియేటర్ వెనక కొంతమంది బయట వ్యక్తుల్ని తీసుకొచ్చి చెత్తను తీయించే పని చేస్తుండగా పారిశుధ్య కార్మికులు అడ్డుకున్నారు. అక్కడికి వెళ్లి నిరసనలు తెలిపారు. అక్కడ నుండి వారిని పంపించి వేశారు. ఈ క్రమంలో కొద్దిసేపు వాగ్వివాదం చోటచేసుకుంది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి గోపాల్, నరేష్ మాణిక్యం, నరసయ్య,శీను, హసేను, గోపీనాయక్ పాల్గొన్నారు. నందిగామ పట్టణం మున్సిపల్ కార్యాలయం ఆవరణ ముందు సమ్మెలో పాల్గొన్న మున్సిపల్ కార్మికులకు టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. కార్మికుల జీవనోపాధి కోసం నిత్యావసర సరుకుల కిట్లను నందిగామ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య అందజేశారు. **తిరువూరు:** తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం చేయకుండా సచివాలయ ఉద్యోగులతో పారిశుధ్య పనులు చేయించడానికి ప్రయత్నించిన అధికారులను తిరువూరులో పారిశుధ్య కార్మికులు అడ్డుకున్నారు. కమిషనర్, నగర పంచాయతీ కార్యాలయం వద్ద రోడ్డుపై చీపుర్లతో సచివాలయ ఉద్యోగుల చేత ఊడిపించడానికి వెళ్తుండగా సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు అడ్డుకున్నారు. 'మాకు ఇవ్వని గ్లౌజులు, మాస్కులు మీకు ఎక్కడి నుంచి వచ్చాయి' అంటూ నిలదీశారు. సచివాలయ ఉద్యోగులతో గానీ, బయట వ్యక్తులతో గానీ పని చేయించవద్దని పలువురు పారిశుధ్య మహిళా కార్మికులు కమిషనర్ బాలకృష్ణ కాళ్లు పట్టుకుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి వెంకటేశ్వరరావు నాయకులు పి. శ్రీనివాసరావు, ఎం ప్రకాషరావు, జనసేన నాయకులు ఉయ్యూరు జయప్రకాష్ పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** కొండపల్లిలో మున్సిపల్ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బి అప్పారావు, కార్యదర్శి టి సూరిబాబు, నాయకులు దేవుళ్లు, రమణ, ప్రసాద్, సురేష్, లక్ష్మయ్య, కృష్ణ, మణికంఠ, సింహాచలం, శ్రీను, నరసింహారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** ఎన్టీఆర్ సర్కిల్‌లో కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కార్మికుల వద్దకు వచ్చి సమ్మెను విరమించాలని, గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వం కార్మికులకు ఎక్కువ వేతనం ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఎఐటియుసి నాయకులు కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, రావెళ్ల శేషు, ఎ.శివాజీ, పోతుపాక వెంకటేశ్వర్లు, కార్మికులు ఎలకమ్మ, మార్తమ్మ, సమాధానం, వి.భాస్కర్, వి.వెంకట్ నారాయణ, ప్రసాద్, వాసు, తిరుపతమ్మ తదితర కార్మికులు పాల్గొన్నారు.

తిరువూరులో పనులు అడ్డుకుంటున్న కార్మికులు

జగ్గయ్యపేటలో నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నంలో...

నందిగామాలో నిత్యావసరాలు పంపిణీ

కృష్ణలంక రాణిగారితో 18వ డివిజన్‌లో సమ్మెలో ఉన్న మునిసిపల్ కార్మికురాలు మోపిదేవి మరియమ్మపైకి క్లాప్ ఆటో డ్రైవర్ దౌర్జన్యంగా, స్పీడ్‌గా దూసుకెళ్లాడు. టైర్ కింద పడిన ఆమెను ఆటో కొద్ది దూరం లాక్కెళ్లింది. దీంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనతో స్పృహ తప్పి, ఆమె పడిపోవడంతో తోటి కార్మికులు డ్రైవర్ చర్య పట్ల తీవ్రంగా నిరశించారు. వెంటనే అతనిని అదుపులోకి తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని మహిళా కార్మికులు డిమాండ్ చేశారు. ఈ చర్యను నిరశిస్తూ ఎపి మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్

యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్ నేతృత్వంలో డివిజన్‌లోని పలువురు మహిళా కార్మికులు కృష్ణలంక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. క్లాప్ డ్రైవర్‌పై కేసును నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటామని సిఐ దుర్గారావు కార్మికులకు హామీనిచ్చారు.

రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రూ.2.95 కోట్లతో కొత్త రెడ్డిగూడెం నుండి కూనపరాజుపర్వ వెళ్లే రహదారి అభివద్ధి పనులను విజయవాడ ఎంపీ

కేశినేని శ్రీనివాస్ (నాని), మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. రెండు వంతెనల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న), జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌బిఆర్‌సి అధ్యాపకునికి పిహెచ్‌డి

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో పనిచేస్తున్న అధ్యాపకులు బి

రాజేంద్రప్రసాద్ కు ఆంధ్ర యూనివర్సిటీ విశాఖపట్నం వారు పీహెచ్డీని ప్రధా నం చేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్సెంబుల్ లెర్నింగ్ మోడల్ ఫర్ ప్రిడిక్షన్ ఆఫ్ షోల్డర్ ఇంప్లాంట్ మనుఫ్యాక్చరర్ యూజింగ్ ఎక్స్రే ఇమేజెస్ అనే అంశంపై చేసిన పరిశోధనకు పిహెచ్డిని ప్రధానం చేశారన్నారు. రాజేంద్ర ప్రసాద్ ను కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి వివిధ శాఖల విభాగాధిపతులు అభినందించారు.

విజయసాయిరెడ్డిని కలిసిన కీర్తి సౌజన్య

ప్రజాశక్తి-వీరులపాడు: నూతన సంవత్సర సందర్భంగా పార్లమెంట్ సభ్యులు విజయసాయిరెడ్డిని తన నివాసంలో వీరులపాడు మండల జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య మర్యాదపూర్వకంగా కలిశారు. అయితే ఇటీవల తాడేపల్లిలోని సీఎం క్యాంప్ ఆఫీస్‌లో ఓఎస్‌డి ధనుంజయరెడ్డిని ఆమె కలవడం పట్ల మండలంలో చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యే సీట్ ఆశిస్తున్నారా, మర్యాదపూర్వకంగా కలుస్తున్నారా అనేది మండలంలో చర్చించుకుంటున్నారు.

దుర్గావతికి డాక్టరేట్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: నగరంలోని శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా డిగ్రీ కళాశాల గణిత అధ్యాపకురాలు. పి.వి.

దుర్గావతి గణిత విభాగంలో డాక్టరేట్ డిగ్రీ పొందారు. దుర్గావతి గ్రాఫ్ థియరీ లో చేసిన పరిశోధనలకు గాను కష్ణా విశ్వవిద్యాలయం డాక్టరేట్ డిగ్రీ నీ ప్రకటించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ టి.విజయ లక్ష్మి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.కల్పన అభినందించారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-తిరువూరు: దేశ తొలి ఉపాధ్యాయిని సావిత్రి బాయి పూలే బాలికా విద్య కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని జనవిజ్ఞా న వేదిక(జెవివి) సమతా విభాగం మండల కన్వీనర్ ఎస్.ఉషారాణి అన్నారు. బుధవారం రాత్రి స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల వసతి గహంలో జెవివి ఆధ్వర్యంలో జరిగిన సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయినులు జి.అలివేలుమంగ, వి.శిరీష, ఎం.అనురాధలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.గంగాధర్, ఉపాధ్యక్షుడు ఎం.హరికష్ణ, నాయకులు పి.శీనయ్య,ఎం.సుధాకర్, డి.సుదర్శన్, బి. సైదులు, ఎం. రాంప్రదీప్, వై.మాధవి, వసతి గృహ సంక్షేమ అధికారిణి కె.సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచడం కోసం నిబద్ధతతో కృషి చేస్తున్నట్లు ఎంఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి అన్నారు. యుటిఎఫ్ ఉపాధ్యాయుల కృషితో తయారుచేసిన స్టడీ మెటీరియల్‌ను స్థానిక గీతాంజలి స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు నాగేశ్వరరెడ్డి బుధవారం అందజేశారు. స్టడీ మెటీరియల్‌ను ఉపయోగించుకొని పదో తరగతిలో ఉత్తీర్ణులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు భాస్కరరావు, జిల్లా కార్యదర్శి భవాని, మండల కార్యదర్శి సుబ్రహ్మణ్యం, గీతాంజలి స్కూల్ కరస్పాండెంట్ కోటిరెడ్డి పాల్గొన్నారు. **మైలవరం:** పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను గురువారం అందజేశారు. చంద్రాల, వెల్వడం పాఠశాల, బాయ్స్ హైస్కూల్ విద్యార్థులకు కోడిరెక్కల ప్రసాద్, పొందుగల ఉన్నత పాఠశాలలో కరీమున్నీసా బేగంల సహకారంతో స్టడీ మెటీరియల్ అందజేశారు.

రెడ్డిగూడెంలో...

దళితవాడను అభివృద్ధి చేయాలని వినతి

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండల కేంద్రంలో దళితవాడ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ టిడిపికి చెందిన కొందరు దళితులు ఎంపి కేశినేని నానిని కోరినట్లు నాయకులు మాతంగి రామారావు తెలిపారు. సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిని కోరారు. ఈ కార్యక్రమంలో చాట్ల అచ్చియ్య, మల్లాది చిన్నలాజరు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

విజయవాడ: విజయవాడ ఠాగూర్ లైబ్రరీలో శనివారం ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అమరావతి కంటి ఆసుపత్రి వైద్యులు, దుహిత దంత వైద్యశాల, హియరింగ్ ఎయిడ్ సొల్యూషన్స్, మిత్ర మల్టీ స్పెషాలిటీ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ జమల పూర్ణమ్మ పాల్గొంటారని తెలిపారు.

డిఎస్‌సి ప్రకటించాలని నిరసన

ప్రజాశక్తి-అవనిగడ్డ : వైసీపీ ప్రభుత్వం వారం రోజుల్లో మెగా డీఎస్సీ ప్రకటించకపోతే తాడేపల్లి ప్యాలెస్‌ను ముట్టడిస్తామని నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ సిద్ధిక్ స్పష్టం చేశారు. గురువారం అవనిగడ్డలో డీఎస్సీ అభ్యర్థులు రోడ్ ఎక్కి ప్రధాన సెంటర్ అయినా రాజీవ్ గాంధీ బొమ్మ వద్ద ఆందోళనకు దిగారు. మానవహారం ఏర్పాటు చేసి రాస్తారోకో నిర్వహించారు. ప్రతి ఏటా మెగా డీఎస్సీ ఇవ్వకుండా సీఎం జగన్ మోసం చేశారంటూ జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీనితో పోలీసులు డీఎస్సీ అభ్యర్థులను అరెస్టు చేసి వాహనాలు ఎక్కించేందుకు ప్రయత్నం చేయగా మరో వైపు నుంచి మిగిలిన అభ్యర్థులు దూసుకొచ్చి లారీల చక్రాల కింద పడుకొని ఆందోళన వ్యక్తం చేయడంతో పోలీసులు చేసేదిలేక వెనక్కు తగ్గారు. కాగా డీఎస్సీ అభ్యర్థులకు మద్దతుగా టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్ రామ్, జనసేన పార్టీ నాయకులు గుడివాడ శేషుబాబులు కార్యకర్తలతో తరలివచ్చి ఆందోళన చేస్తున్న డీఎస్సీ అభ్యర్థులకు సంఘీభావం తెలిపి ఆందోళనలో పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న డీఎస్సీ నిరుద్యోగ అభ్యర్థులు

క్రీడా స్ఫూర్తితో ఆడుదాం : ఎండిఒ

ప్రజాశక్తి- చల్లపల్లి : జట్ల మధ్య తీవ్రమైన పోటీ ఉన్నప్పటికీ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో వ్యవహరించి ముందుకు సాగాలని చల్లపల్లి ఎంపీడీవో సిహెచ్ చినరాట్నాలు సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం-ఆంధ్ర పోటీల్లో భాగంగా చల్లపల్లి ఎస్.ఆర్.వై.ఎస్.పి. హైస్కూల్ క్రీడా మైదానంలో గురువారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. చల్లపల్లిలోని ఒకటి, రెండు, నాలుగు సచివాలయాలకు రెండేసి చొప్పున క్రికెట్ జట్లు రాగా వారికి పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న జట్టు సభ్యులు అందర్నీ పేరుపేరునా పరిచయం చేసుకుని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టాస్ వేయించి పోటీలలో ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీడీవో చినరాట్నాలు మాట్లాడుతూ... సచివాలయాల పరిధిలో విజయం సాధించిన జట్లను మండల స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారు మండల స్థాయి నుంచి జిల్లా ఆపై రాష్ట్ర స్థాయి వరకు వెళ్లే అవకాశం ఉందని వివరించారు. ఈవోపీఆర్డి బి.అశోక్, సానిటరీ ఇన్స్పెక్టర్ కె.సుధాకర్, చల్లపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

సిమెంట్ బెంచీల ఏర్పాటు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ పట్టణంలోని పలు ప్రాంతాలలో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు రూ 40 వేల వ్యయంతో పలు ప్రాంతాలలో సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు. గురువారం అవనిగడ్డ లోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల ముందు, నేరేళ్ల పాలెం బస్టాండ్ వద్ద, సీతాయలంక వద్ద, కొత్తపేట సెంటర్లో లంకమ్మ మాన్యం రామాలయం వద్ద పట్టణంలోని ప్రధాన కోడలలో ఈ బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్నాధ్, చెన్నగిరి సత్యనారాయణ పాల్గొన్నారు

'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఎంతో ఉపయోగకరమని మున్సిపల్ కమిషనర్ వి మురళీకష్ణ అన్నారు. గురువారం స్థానిక 31వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ - 2 నిర్వహించి ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు గొర్ల శ్రీను, నాయకులు మండలి హనుమంతరావు, ఎం.వి.నారాయణరెడ్డి, వార్డు పెద్దలు నైనవరపు శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

16వ రోజుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయ మైన డిమాండ్స్ పరిష్కరించాలని ,గత ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (జెఎసి) ఆధ్వర్యంలో కలక్టరేట్ ధర్నా చౌక్ లో చేపట్టిన నిరవదిక సమ్మె గురువారానికి 16 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (జెఎసి) జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల పి.పోతురాజు ,ఎస్.శివ నాగరాజు లు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ లు అమలు చేయాలన్నారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ కుటుంబ సభ్యులతో కలిసి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మెలో ఉపాధ్యక్షులు ఎల్ రాజేష్ బాబు, ప్రోగ్రామింగ్ కో-ఆర్డినేటర్ ఎం.నాగార్జున, కోశాధికారి ఎం.ప్రశాంతితో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు సాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం టౌను మరియు రూరల్‌లో జరిగిన రెండు వేర్వేరు అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు గురువారం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో రూ.15,000 ఖరీదు చేసే సహాయన్ని అందించారు. మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలోని 30 డివిజన్ చింతాగుంటపాలెం లో ఆదివారం రాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో పుట్టి బాబురావుకు చెందిన నివాసగహం షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని కి ఆహుతి అయి సుమారు లక్ష రూపాయలు పైగా ఆస్తి నష్టం వాటిల్లింది. గురువారం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ తరపున ఆ కుటుంబానికి నిత్యవసర వస్తువులు, వంటసామాగ్రి బియ్యం ,బట్టలు,వేయి రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదే విధంగా బందరు మండలం పెదపట్నం దళితవాడలో బుధవారం జరిగిన మరో అగ్నిప్రమాదం తోకల దేవమణి ఇల్లు కాలిపోయి రెండు లక్షలు నష్టం కలిగింది. దేవమణి కుటుంబానికి ఫ్రెండ్స్ సర్కిల్ తరుపున నిత్యవసర వస్తువులు బియ్యం బట్టలు వంట సామాగ్రి కూరగాయలు వేయి రూపాయలు నగదు సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో లంకిశెట్టి బాలాజీ, 15వ వార్డ్ మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ, మాదిరెడ్డి అంజిబాబు. మాదిరెడ్డి బాబా, యెరువ హేమశ్రీ పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న దృశ్యం

బాలుర వసతి గృహానికి ఆర్వో ప్లాంట్ వితరణ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మచిలీపట్నంలో సబ్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న రాజేష్ సహకారంతో స్థానిక నోబుల్ కాలనీలో ఉన్న కెయస్ హెచ్ బాయ్స్ హాస్టల్ కు రూ.30,000 విలువ గల ఆర్ ఒ ప్లాంట్ ను గురువారం అందజేశారు. వసతి గహంలో బాలురు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుండటం గమనించిన మైత్రీ బందం ఆ విషయాన్ని ఫౌండేషన్ సభ్యులు రాజేష్ కి తెలియపరచగా ఆయన వెంటనే స్పందించి 20 వేల రూపాయలు విరాళం అందించారు. మైత్రీ ఫౌండేషన్ సభ్యుల విరాళాల ద్వారా సేకరించిన 10 వేల రూపా యలు కలిపి మొత్తం 30 వేల రూపాయలతో ఆర్వో ప్లాంట్ ను నెలకొల్పారు. యస్ ఐ రాజేష్ చేతుల మీదుగా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు కె వేణుకుమార్, కార్యదర్శి రాధాకష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-ఉయ్యూరు : పదో రోజు మున్సిపల్ కార్మికుల సమ్మె,మున్సిపల్ కార్మికుల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాజేష్ అన్నారు. గురువారం ఉయ్యూరు నగర పంచాయతీ కార్యాలయం ముందు మున్సిపల్ కార్మికుల సమ్మె కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వి చింతయ్య, అధ్యక్షులు రామయ్య, ఉపాధ్యక్షులు బాలకష్ణ, కమిటీ సభ్యులు సుజాత, రమణయ్య, శివయ్య, పాపారావు, తిలక్కు, మంగ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడ మున్సిపల్ కార్యాలయం ముందు చేపట్టిన మున్సిపల్ వర్కర్స్ నిరసన గురువారం నాటికి 10వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఈ నిరాహార దీక్షలో సిఐటియు డివిజన్ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి, మున్సిపల్ వర్కర్స్ ధనాల సత్యనారాయణ, పురపాలక సంఘ కార్యాలయ పరిధిలోని కార్మికులు పాల్గొన్నారు.

ఉయ్యూరులో ఆందోళన చేస్తున్న కార్మికులు

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు : డిఎస్‌పి

ప్రజాశక్తి-మోపిదేవి : చల్లపల్లి నుంచి ఇటు మోపిదేవి వైపు అటు బందరు వైపు కలిసే కూడలి ప్రదేశంలో 216 ఏ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల కట్టడికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు అవనిగడ్డ డిఎస్పి మురళీధర్ తెలిపారు. మోపిదేవి మండలంలోని పెదప్రోలు పంచాయతీ శివారు గల కాసానగరం జంక్షన్ వద్ద ఏర్పాటు చేస్తున్న స్టాపర్లను డిఎస్పి మురళీధర్ గురువారం పరిశీలించారు. చల్లపల్లి సిఐ సిహెచ్ నాగప్రసాద్ ఆధ్వర్యంలో మోపిదేవి ఎస్ఐ వీర వెంకట సత్యనారాయణ పర్యవేక్షణలో ఏర్పాటు చేస్తున్న స్టాపర్లను డిఎస్పి పరిశీలించి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నేషనల్ హైవే పై కూడళ్ళ వద్ద స్టాపర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కాసానగరం జంక్షన్ వద్ద ఇటీవల ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో స్టాపర్లను ఏర్పాటు చేసి జాతీయ రహదారిపై వెళ్లే వాహనాల వేగాన్ని అదుపు చేయనున్నట్లు పేర్కొన్నారు. మోపిదేవి ప్రధాన సెంటర్ సమీపంలో మరిన్ని స్టాపర్లు ఏర్పాటు చేయనున్నట్లు డి.ఎస్.పి వెల్లడించారు.

బెల్టు షాపుపై దాడి : మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-కోడూరు : కోడూరులోని ఆర్యవైశ్య కళ్యాణమండపం పరిసర ప్రాంతాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాప్ పై కోడూరు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడూరుకు చెందిన బి.గణేష్ అనే యువకుడు మద్యం సీసాలను నిల్వ ఉంచి అక్రమంగా అమ్ముతున్నాడని సమాచారం రావడంతో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో భాగంగా రూ.4400 విలువ గల 30 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలియజేశారు.

విద్యార్థులు ఉన్నత స్థితికి చేరాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని మంచి వ్యక్తిత్వంతో సేవా గుణం ఏర్పచుకుని సమా జంలో స్ఫూర్తిదా యకులు కావాలని రత్నగ్రూప్ అధినేత, లయన్స్ క్లబ్ సభ్యుడు బోరుకాటి ప్రసాదరాజు అన్నారు. కాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో లయన్స్ క్లబ్, రత్నగ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో రూ.2.23 లక్షల వితరణతో తాగు నీటిసౌకర్యం, ఇంటర్నెట్ తదితర సౌకర్యాలను ప్రసాదరాజు, శ్యామలాదేవి గురువారం ప్రారంభించారు. కాటూరు స్కూల్లో ఒక విద్యార్థిని, పెదఓగిరాల జడ్పీహెచ్ స్కూల్లో మరొక విద్యార్థినికి రూ. 13వేల విలువచేసే రెండు సైకిళ్లు అందజేశారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎండి ఇస్మాయిల్, క్లబ్ జిల్లా క్యాబినేట్ ట్రెజరర్ నూకల సాంబశివరావు, కార్యదర్శి నల్లా శ్రీనివాసరావు, రావులపల్లి సుధాకర్, దినవహి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

యువత భవిష్యత్తు ప్రశ్నార్థకం : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విధ్వంసక పాలన సాగిస్తున్నారని మాజీ సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ తీవ్రంగా దుయ్యబట్టారు. గురువారం అవనిగడ్డ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారన్నారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ప్రకటిస్తానని నమ్మించి మోసం చేశారని విమర్శించారు. డీఎస్సీ ఎప్పుడు ప్రకటిస్తారా అని ఎదురుచూసే డిఎస్సి శిక్షణ పొందుతున్న వారు రోడ్డెక్కాల్సిన పరిస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు.

వైద్య ఖర్చులకు సాయం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని 8.వడివిజన్ విశ్వబ్రాహ్మణ కాలనీకి చెందిన పోలిమెట్ల పద్మావతి భర్తను కోల్పోయి క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ కావడంతో ఆమె పరిస్థితికి జనసేన నాయకులు బండి రామకృష్ణ చేతుల మీదుగా పదివేల రూపాయలను వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా రామకష్ణ మాట్లాడుతూ స్థానికులు మానవ తావాదులు స్వచ్ఛంద సంస్థలు స్పందించి బాధిత కుటుంబానికి చేయూతనివ్వాలని రామకష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, జిల్లా జనసేన నాయకులు చౌదరి ,జన్ను నాగరాజు,మోక రవి,డివిజన్ ఇన్చార్జిలు చిరంజీవి, పృథ్వి, రాజేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ దమనకాండపై నిరసనలు

24వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

మైలవరంలో...

జగ్గయ్యపేటలో...

నందిగామలో...

తిరువూరులో...

ప్రజాశక్తి-విజయవాడ: అంగన్‌వాడీల సమ్మె గురువారం నాటికి 24వ రోజుకు చేరింది. కేసులు, నిర్బంధాలు, పోలీసుల బెదిరింపులు వెరవకుండా గురువారం కూడా భారీ సంఖ్యలో అంగన్‌వాడీలు హాజరై సమ్మెలో చేశారు. బుధవారం కలెక్టరేట్ల ముట్టడి సందర్భంగా ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ అంగన్‌వాడీ మహిళలు ధర్నా చౌక్‌లో నల్లబ్యాడ్జీలు పెట్టుకొని, నల్ల జెండాలు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. తొలుత సమ్మె శిబిరాన్ని యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు డివి కృష్ణ ప్రారంభించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు తులసిరెడ్డి, నగర అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బేబిరాణి, కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు విధించాలనుకుంటుందో అదే స్థాయిలో అంగన్‌వాడీల సమ్మె కూడా ఉధృతం అవుతుందని హెచ్చరించారు. పోలీసుల కేసులు, నిర్బంధాలు అంగన్‌వాడీలకు కొత్తేమి కాదని, ఇప్పటికయినా బేషజాలకు, మొండితనానికి పోకుండా చర్చల ద్వారా న్యాయమైన కోర్కెల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు మద్దతునిచ్చే సిపిఎం, సిఐటియు నేతలను కూడా అనేక రూపాల్లో ఇబ్బందులు పెడుతున్నారని, ఇలాగే వ్యవహరిస్తే రానున్న కాలంలో ఈ ప్రభుత్వానికి అంగన్‌వాడీలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ, అధ్యక్షులు గజలక్ష్మి, నాయకులు యల్లారాణి, సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు కె దుర్గారావు, ఎంవి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. **మైలవరం:** అరెస్టులను నిరసిస్తూ స్థానిక ఎంపీడీవో కార్యాలయ నుండి బోసు బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పివి ఆంజనేయులు మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపడుతుంటే పోలీసులు పలువురు నాయకులపై దౌర్జన్యం చేయటం

విజయవాడ ధర్నా చౌక్‌లో నిరసన

హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మైలవరం, జి కొండూరు మండలాల కార్యదర్శులు సిహెచ్ సుధాకర్, కె.బాలకృష్ణ, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి వజ్రాల వెంకటరెడ్డి, రైతు సంఘం నాయకులు సుబ్బారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అంగన్వాడి యూనియన్ నాయకులు పుష్పకుమారి, సిహెచ్ శారద పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడిలు సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి.రాము, ప్రజా సంఘాల నాయకులు కోటా కృష్ణ, దంతాలు వెంకటేశ్వర్లు, అంగన్వాడి యూనియన్ నాయకులు మధుకుమారి, అంజమ్మ విశాలాక్షి, సువర్చల, రత్నకుమారి, లక్ష్మీ, మేరి, లీల జానమ్మ, ఉమారాణి ఖాజాబి, హసీనా తదితరులు పాల్గొన్నారు. **నందిగామ:** 65వ నెంబర్ జాతీయ రహదారి ముట్టడికి అంగన్‌వాడీలు వెళ్లటానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గాంధీ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్, యూనియన్ ప్రాజెక్ట కార్యదర్శి కోల్లి సరళ, వెంకట్రావమ్మ, సూజాత, మహాలక్ష్మి, వేణు, పిచ్చిమ్మ, వనిత, లక్ష్మీ, వాసవి, రాణి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయక్ పాల్గొన్నారు. **తిరువూరు:** ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ తిరువూరు ఫ్యాక్టరీ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.వెంకటేశ్వరరావు, ఆకుల రవి, ఐద్వా నాయకురాలు పి.తులసీరాణి, ఎం.నాగమణి, ఎం.లక్ష్మి, పి.పద్మావతి, ఎం.నాగమణి పాల్గొన్నారు.

పోలీసు దమనకాండపై సిపిని కలిసిన అంగన్‌వాడీల బృందం

ప్రజాశక్తి-విజయవాడ: ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి బుధవారం అంగన్‌వాడీల అరెస్టులు, కేసులు, నిర్బంధాలు, దాడులు చేయించిన దానికి నిరసనగా గురువారం నల్లబ్యాడ్జీలు పెట్టుకొని, నల్ల జెండాలు పెట్టి సమ్మె చేశారు. పోలీసుల అతి ఉత్సాహం ప్రదర్శించడంతో మహిళలకు బట్టలు ఊడిపోవడం, బూట్ కాలుతో తన్నడం, బూతులు తిట్టడం, బలవంతంగా ఈడ్చి పడేయడం వంటి పరిణామాలపై నగర పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటాకు అంగన్‌వాడీల బృందం గురువారం సిపి కార్యాలయంలో వినతిపత్రం అందజేసింది. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బేబిరాణి, కె సుబ్బరావమ్మ, అనకాపల్లి జిల్లా కార్యదర్శి శేషు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ తదితరులు సిపిని కలిసిన వారిలో ఉన్నారు. పోలీసుల ఆగడాలను నిలువరించాలని, మహిళలని కూడా చూడకుండా విజయవాడ సిటీతో పాటు రూరల్ ఏరియాల్లో కూడా పోలీసులు బెదిరించడాలు, కేసులు బనాయించడం వంటి చర్యలకు పూనుకుంటున్నారని నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం నుంచి ధర్నా చౌక్‌లో జరిగే 24 గంటల రిలే దీక్షలకు భద్రత కల్పించాలని కోరారు. దీనిపై సిపి స్పందిస్తూ అన్ని విషయాలను పరిశీలించి, విచారిస్తామన్నారు.

చంద్రబాబు బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-తిరువూరు: ఈ నెల 7వ తేదీన రా కదలిరా కార్యక్రమంలో భాగంగా తిరువూరులో చంద్రబాబు నిర్వ హించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని టీడీపీ సీనియర్ నాయకులు

కేశినేని శివనాథ్(చిన్ని), నక్కా ఆనందబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తిరువూరు అయ్యప్ప స్వామి దేవాలయం పక్కన గల స్థలంలో నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను వారు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విలేకరితో మాట్లాడుతూ ప్రజలు, టిడిపి, జనసేన నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు చంద్రబాబు ఎప్పుడె ప్పుడు వస్తారని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని ప్రజలు తమ బాధను చంద్రబాబుకు చెప్పుకోవడానికి ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. వైసిపి నుండి తండోపతం డాలుగా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు ఇతర పార్టీలకు వెళ్త న్నారని, జగన్ తన ఎమ్మెల్యేలను మరొక చోటకు మా రుస్తున్నారని, ఒక చెత్తని వేరొక చోటకు మార్చినంత మాత్రాన చెత్త చెత్తే అవుతుందని, జగన్ ఇంటికి వెళ్ళ టం ఖాయమని ఉద్ఘాటించారు. జనసేన, టిడిపి ఆధ్వ ర్యంలో జరగనున్న చంద్రబాబు సభను లక్షలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశా రు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ శావల దేవదత్తు, పరిశీలకులు చిట్టాబత్తిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రూ.149కే కెఎఫ్‌సి లంచ్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

కెఎఫ్‌సి అతి తక్కువ ధరకే లంచ్ స్పెషల్ మీల్స్‌ను అందిస్తుందని ఎం.జి.రోడ్డు కెఎఫ్‌సి సంస్థ ఇన్‌ఛార్జి కె.టి.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కెఎఫ్‌సి రుచుల కోసం ఎంతో మంది ఆసక్తి చూపుతుంటారని, అటువంటి వారి కోసం రూ.149కే స్పెషల్ భోజనం అందించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇందులో లాంగర్ బర్గర్‌లు, రోల్స్, రైల్ బౌల్‌తో పాటు ఐకానిక్ హాట్, క్రిస్పీ చికెన్, పెరి పెరీ చికెన్ స్ట్రిప్స్, ఫ్రైస్‌తో పాటు రిఫ్రెషింగ్ డ్రింగ్‌తో పాటు వివిధ రకాలైన వెరైటీలు భోజనంతో ఎంచుకోవచ్చని తెలిపారు. కెఎఫ్‌సి రెస్టారెంట్‌లో ఉదయం 11 నుండి 4 గంటల వరకు లంచ్ మెనూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

నూతన పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-కంచికచర్ల: ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సామాజిక పింఛన్ల మొత్తాన్ని రూ.3 వేలకు పెంచి సీఎం జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన నూతనంగా మంజూరైన 170 మందికి సామాజిక పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగని సంక్షేమ పథకాలను అత్యంత సమర్థవంతంగా, పారదర్శకంగా, పార్టీలకతీతంగా అమలు చేస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు, ఉప సర్పంచ్ వేమా సురేష్‌బాబు, ఎంపిపి షేక్ మలక్ బషీర్, ఎంపిడిఓ కె శిల్ప, సర్పంచ్ వేల్పుల సునీత, వైసిపి నాయకులు చింతా రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు. **నందిగామ:** మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల స్థాయిలో వైయస్ఆర్ పెన్షన్ కానుకలను శాసనసభ్యులు మొండితోక జగన్‌మోహన్‌రావు గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. **విస్సన్నపేట:** మండలంలోని స్థానిక పుట్రేల రోడ్ మార్కెట్ యార్డ్‌లో వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమం నిర్వహించారు. పింఛన్లను ఎంపీడీవో ఎస్.వెంకటరమణ అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర్ రెడ్డి, కెడిసిసి డైరెక్టర్ భూక్యరాణి, ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి, జేపీసీ చైర్మన్ అనుమోలు శివబాజీ పాల్గొన్నారు.

కంచికచర్లలో...

విస్సన్నపేటలో...

జగన్‌కే మా మద్దతు

బిసి సంఘాల సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: బలహీన వర్గాల మద్దతు వైయస్ జగన్‌కే ఉంటుందని పలువురు వక్తలు అన్నారు. బీసీ సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎన్.మారేష్ అధ్యక్షతన 139 బిసి కులాల సమావేశం నగరంలోని ఓ హోటల్‌లో గురువారం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ సామాజిక న్యాయంలో ముఖ్యమంత్రి జగన్ దేశానికే ఆదర్శమన్నారు. బలహీనవర్గాల పాలితులుగానే కాదు, పాలకులుగా ఉండాలన్నదే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమన్నారు. రానున్న కాలంలో కూడా బీసీ వర్గాల అభ్యున్నతికి ప్రస్తుత ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. అందుకే బిసి కులాలు మద్దతు ఇస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్

ఎన్.మారేష్, నాయకులు బెజవాడ గణేష్ , రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల బేబీరాణి, కురుబ సంఘం నిర్వాహకులు జబ్బల శ్రీనివాస్, అఖిల భారత యాదవ సంఘం నాయకులు జక్కా శ్రీనివాసరావు, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

24వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

బంటుమిల్లిలో బస్సులు తుడుస్తున్న అంగన్‌వాడీలు

మొవ్వలో జీవో ప్రతులు తగులబెడుతున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కనీస వేత నం 26 వేలు చెల్లించాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మచిలీపట్నం కలక్టరేట్ చేస్తున్న నిరవధిక సమ్మె గురువారానికి 24 రోజుకు చేరుకుంది. ఈ సంద ర్భంగా సెక్టార్ అధ్యక్షురాలు నాంచారమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం నాలుగుసార్లు చర్చలు పిలిచి వేతనాలు పెంచడానికి నిధులు లేవని సాకులు చెప్పడాన్ని తీవ్రంగా వ్యతిరకిస్తున్నామన్నారు. ఈ సమ్మెలో సంఘ నాయకులు లక్ష్మి, మరియు కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ బంటుమిల్లి బస్టాండ్ దగ్గర ధర్నా చేసి అనంతరం ఆర్టీసీ బస్సులు తుడిసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, పెడన కత్తివెన్ను బంటుమిల్లి అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు. **పామర్రు:** పామర్రులో అంగన్‌వాడీలు చేపట్టినసమ్మెకు అంగన్వాడి మాజీ ఉద్యోగులు యు ఉమాసుందరి. బి మల్లేశ్వరి తదితరులు మద్దతు తెలిపారు. ఆటపాటలతో నిరసన తెలిపారు. ప్రాజెక్ట్ నాయకురాలు రత్నశ్రీ, కే ఉమారాణి. పద్మజ రాజేశ్వరి. చిన్నారి, సిఐటియు నాయకులు ఓ గంగాధర్. ముళ్ళపూడి విల్సన్.కే నాగభూషణం పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వద్ద అంగన్‌వాడీలు వినూత్నంగా చెవులు మూసుకొని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు తాడంకి నరేష్, ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు నళిని కుమారి, ఎం రేవతి, సెక్టార్ లీడర్ రమాదేవి, సిహెచ్ విజయలక్ష్మి, ఎం కనకరత్నం, కాళిమ్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలో అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న సమ్మెకు జిల్లా కౌలు రైతుల సంఘం సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వాకా రామచంద్రరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి ఆదిశేషు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యండి కరిముల్లా, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ధో నే సహదేవుడు సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు నిర్మలజ్యోతి, ఏ నాగమణి, జి సుశీల, కే పాములమ్మ , కాశీ, హంస, కే విజయ రాణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి - మొవ్వ :** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ ప్రతులను మొవ్వలో అంగన్వాడీలు దగ్ధం చేసి నిరసన తెలిపారు. వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలు వంటి ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం జీవో విడుదల చేసేంతవరకు సమ్మె విరమించేది లేదని ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది స్పష్టం చేశారు. మొవ్వ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు విజయలక్ష్మి,రాజారత్నం, కోశాధికారి గంగాభవాని తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించగా పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా నాయకులు కొడాలి శ్రీనివాసరావు ఆందోళనకు సంఘీభావం తెలిపారు. **ప్రజాశక్తి-గుడివాడరూరల్:** స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడిలు చేస్తున్న సమ్మె 24వ రోజుకు చేరుకుంది. ఈ కార్యకక్రమంలో సిపిఎం కార్యదర్శి అసిపి రెడ్డి, గుడ్లవల్లేరు కార్యదర్శి బివి శ్రీనివాసరావు, అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గుడివాడ సెక్టార్ అధ్యక్షురాలు యెండూరి గీత, యూనియ కార్యదర్శి తూమేటి గీత పాల్గొన్నారు.

గుడివాడలో...

అవనిగడ్డలో...

కంకిపాడులో...

పామర్రులో...

నేడు కెడిసిసి గుడ్లవల్లేరు బ్రాంచ్ ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కే డి సి సి బ్యాంక్ గుడ్లవల్లేరు బ్రాంచ్ సొంతభవన ప్రారంభోత్సవాన్ని ఈనెల 5వ తేదీ ప్రారంభి స్తున్నట్లు కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ పడమట సుజాత తెలిపారు. కే డి సి సి బ్యాంక్ రూ 99 లక్షల సొంత నిధులతో రెండంతస్తుల నూతన సొంత భవన నిర్మాణం జరిగింది. అతి కొద్ది కాలంలోనే ఈ నిర్మాణం జరిగిందని ఆమె తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలచౌరి, జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక రాము, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని), కే డి సి సి బ్యాంక్ చైర్మన్ తాతినేని పద్మావతి తదితరులు పాల్గొంటారని తెలిపారు.

మృతుల కుటుంబాలకు పిఎసిఎస్ సాయం

ప్రజాశక్తి కోడూరు : కోడూరు మండలంలోని లింగారెడ్డిపాలెం గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఖాతాదారులైన జన్ను నాగమల్లేశ్వరరావు సన్నాఫ్ మహా లక్ష్మయ్య, అబ్దుల్ మజీద్ సన్నాఫ్ ఈమబ్ ఇటీవల కాలంలో మతి చెందగా వారి ఇరు కుటుంబ సభ్యులకు ఒక్కొక్క కుటుంబానికి 10 వేల రూపాయలు లింగారెడ్డిపాలెం పిఎసిఎస్ చైర్మన్ చిట్టిప్రోలు బ్రహ్మారావు వారి కుటుంబ సభ్యులకు అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఖాతాదారులకు కష్ట సమయాల్లో అండగా నిలుస్తుందని కొనియడారు. ఈకార్యక్రమంలో లింగారెడ్డి పాలెం పిఎసిఎస్ సీఈవో చిట్టిప్రోలు వెంకట సుబ్బారావు, డైరెక్టర్ అద్దంకి పద్మారావు, కడవకొల్లు పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న దృశ్యం

గ్రామాల్లో బెల్ట్‌షాపుల జోరు

ప్రజాశక్తి-గన్నవరం : ప్రభుత్వం బెల్టు షాపులను నిషేధిస్తామని చెప్పిన మాట నీటి మూటేనని ఆచరణలో తేలిపోయిందని ప్రతి ఒకరూ అంటున్నారు. నిజం చెప్పాలంటే ప్రభుత్వం మద్య నిషేధం సంగతి గాలికి వదిలేసిందని విమర్శిస్తున్నారు. గ్రామాల్లో ఇంటింటా మద్యాన్ని ఏరులై పారిస్తోందని చెబుతున్నారు. సుప్రీంకోర్టు మద్యం ప్రభావాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ సక్రమంగా అమలు చేయడం లేదంటున్నారు. దీనిని మేధావులు, విద్యావంతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండలాల్లో ప్రతి గ్రామంలోనూ వీధికో బెల్టు షాపు నడుస్తున్న విషయం అందరికీ తెలిసిన విష యమే. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు మద్యం అమ్మకాలకు బారులు తె రిచారనే విమర్శలున్నాయి. అవి లేనిచోట బెల్టులకు ద్వారాలు తెరిచారని అంటు న్నారు. ప్రస్తుతం మద్యం షాపులు ఊళ్లకు దూరంగా కొత్త ప్రదేశాల్లో ఏర్పాటు చేయడంతో మందు అందరికీ అందుబాటులో ఉండటం లేదు. ఇళ్ల మధ్యలో ఏర్పాటు చేసినషాపులు ఎత్తేయాలని మహిళలు ఆందోళన చేస్తున్న పరిస్థితి ఉంది. ఈనేపథ్యంలో బెల్టులకు గిరాకీ పెరిగిపోయింది. గ్రామాల్లో ఒక టికి నాలుగు బెల్టులు పెట్టుకుని విక్రయలు చేస్తున్నారు. మందు బాబులు పూటు గా తాగి హడావుడి చేస్తున్నారు. కొత్త నిబంధనలతో మద్యం షాపులు దూరమవు తాయని మందుబాబులు ఆందోళన చెందిన వీధికో బెల్టు ఉండటంతో ఆనందం గా ఉంటున్నారు. పగలు కష్టపడి సంపాదించిన సొమ్మంతా మందుకే ఖర్చు చేస్తున్నారని మ హిళలు చెబుతున్నారు. బెల్టులతో మరింత ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు. మండలంలోని ముస్తాబాద, సూరంపల్లి, పురుషోత్తపట్నం, కొండపావులూరు, గోపవరపుగూడెం, చిక్కవరం, కొత్తగూడెం, తెంపల్లి, చిన ఆవుటపల్లి , అల్లాపురం, బుద్ధవరం, అజ్జంపూడి, విఎన్ పురం, చెంచులకాలనీ, గన్నవరం, మర్లపాలెంతోపాటు ఉంగుటూరు మండలంలోని 27 గ్రామాల్లో, బాపులపాడు మండలంలోని34 గ్రామాల్లో, విజయవాడ రూరల్ మండలంలోని ఏడు గ్రామాల్లో బెల్టులు వీధికోకటి ఏర్పాటయ్యాయని స్థానికులు చెబుతున్నారు. ఒక్కో మండల %శీ%లో షాపులకంటే బెల్టుల్లో ఆదాయం బాగుందనే వాదనుంది. ఊరి జనాభాను బట్టి బెల్టు లు నడుస్తున్నాయి. ఆదాయం ఎక్కువగా ఉండటంతో వాటిని ఏర్పాట చేసేందుకు కొందరు పోటీ పడుతున్నారు. రాజకీయంగా అధికారులపై వత్తిడి చేస్తున్న పరిస్థితి కూడా లేకపోలేదు. కొన్నేళ్లు గా బెల్టుల నిర్వాహకులు దండీగాజేబులు నింపుకున్నారనే వాదనుంది. అధికారులు బెల్టుల నియంత్ర ణకు వెళితే రాజకీయ వత్తిళ్లతో వెనక్కి వచ్చేస్తున్నారు. ప్రధాన కూడలి ఏరియాల ల్లో పగలు, రాత్రి తేడాలు లేకుండా షాపుల్లో పెట్టి మందు అమ్మేస్తున్నారని మహి ళలు తెలిపారు. కార్మికులు సంపాదించిన సొమ్మంతా మందుకే సరిపోతుందని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇటీవల పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం (ఫైల్)

పారిశ్రామికవేత్త శ్రీనివాసరావుకు నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రముఖ పారిశ్రామి కవేత్త సాగర్ ఆక్వా ఇండస్ట్రీస్ ఏ బి సి ఫీడ్స్ ,యజమాని తల శిల శ్రీనివాసరావు (63) బుధవారం తన స్వగృహంలో గుండె పోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య కుమారుడు,కుమార్తె ఉన్నారు. ఆయన మృతిపట్ల కార్మికులు సంతాపం తెలిపారు. ఆయన స్వగ్రామం నాగాయలంక. మరణ వార్త తెలుసుకున్న వెంటనే నాగాయలంక కు చెందిన వ్యాపారవేత్త రాజకీయ నాయకుడు మాజీ సర్పంచ్ మండవ బాలవర్ధి, నాగాయలంక ఉపసర్పంచ్ తలశిల వెంకట నరసింహారావు, చల్లపల్లి మండల సిపిఎం పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శీలం నారాయణరావు, జిల్లా కార్మిక గీత సంఘం అధ్యక్షులు వాకా రామచంద్రరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కరీం ముల్ల, ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ప్రగాఢ సంతాపం అనంతరం కుటుంబ సభ్యులనుపరామర్శించి సానుభూతి తెలిపారు. చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, సిపిఐ నాయకులు హనుమానుల నాధ బెనర్జీ, జిల్లా రైతు సంఘం నాయకులు అట్లూరి వెంకటేశ్వరరావు తదితరులు శ్రీనివాసరావు పార్థివ దేహం సందర్శించి నివాళులర్పించారు.

నేటితో ముగియనున్న పైడమ్మ ఉత్సవాలు

ప్రజాశక్తి-పెడన : పట్టణ గ్రామ దేవత శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహెూత్స వాలు గురువారంతో పదో రోజుకు చేరుకున్నాయి. వేకువ జము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని ధూప, దీప, నైవేద్యాలతో పలు పూజలు నిర్వహించారు. అనం తరం మొక్కుబడులను చెల్లిం చారు. పట్టణ, రూరల్ మండలాల నుంచి అత్యధిక సంఖ్యలో సిరి బండ్లు, మేళ తాళాలు, డప్పు వాయిద్యాలు మధ్య అమ్మవారి, పోతు రాజుల ప్రతిమలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. వేల సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఈవో తిక్కిశెట్టి వీర వెంకట మోహన్ రావు అన్ని చర్యలు తీసుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. 11 రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో పదో రోజు నాడు తేప్పోత్సవంలో అమ్మవారిని ఊరేగించడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. ఆలయ వెనుక మన అమ్మవారి చెరువులో ఈ తెప్పోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యుత్ అలంకరణలతో, వేదమంత్రాలు నడుమ అమ్మవారు భక్తులను కనుల విందుగా కనిపించింది. వేలాదిమంది భక్తులు పైడమ్మ తల్లి వందనాలు నినాదాలతో పెడన పట్నం హెూరెత్తింది. ఇదిలా ఉండగా శుక్రవారంతో అమ్మవారు జాతర మహెూత్సవాలు ముగిన్ ఉన్నాయి. శుక్రవారం చివరి రోజు కావడంతో భక్తులు సిరి బండ్లు అధిక సంఖ్యలో పాల్గొని వారి మొక్కుబడులను చెల్లించేందుకు వచ్చేవారికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ సీఈవో తిక్కి శెట్టి వీర వెంకట మోహన్ రావు జాగ్రత్త చర్యలు చేపట్టారు.

అమ్మవారి సిరి బండి

మైనార్టీల అభివృద్ధికి కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ముస్లిం మైనార్టీ వర్గాల ఆర్థిక ప్రగతికి అభ్యున్నతికి సీఎం జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. గురువారం అవనిగడ్డ పార్టీ కార్యాలయం వద్ద చల్లపల్లి కి చెందిన వైసిపి మైనార్టీ నాయకులు వైసిపి మైనార్టీ విభాగం కష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ వైసీపీకి మరోసారి అధికారంలోకి వచ్చేలా మైనార్టీలకు సీఎం జగన్ చేసిన మేలు వివరించాలని కరిముల్లా ఖాన్ కు సూచించారు.

విద్యుత్ షాక్‌తో కార్మికురాలి దుర్మరణం

న్యాయం కోసం యూనియన్ నేతల డిమాండ్

రూ.7 లక్షల నష్టపరిహారం ఇచ్చేలా ఒప్పందం

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : సింగినగర్‌లోని నందమూరి నగర్ సాయిబాబా గుడి వద్ద ఊర్మిళ నగర్ ప్రాంతానికి చెందిన భవన నిర్మాణ కార్మికురాలు రావులపల్లి పద్మ విద్యుత్ షాక్‌కు గురై మరణించింది. తాపీ పని చేస్తూ ఆమె జీవనం సాగిస్తోంది. ఆమెకు భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త ముఠా పనిచేస్తుంటాడు. తాపీ పని చేస్తుండగా, విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించింది. మృతురాలి కుటుంబానికి

సిఐటియు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు అండగా నిలిచారు. కార్మికురాలి కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని కోరుతూ కన్స్ట్రక్షన్ బిల్డింగ్ వద్ద కుటుంబ సభ్యులతో కలిసి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, సిఐటియు నాయకులు ఆందోళన నిర్వహించారు. పద్మకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్ బాబురావు నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి ఓదార్చారు. మృతురాలి కుటుంబానికి రూ.7 లక్షలు నష్టపరిహారంగా, రూ.10 వేలు మట్టి ఖర్చులు ఇచ్చేవిధంగా

ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణంలో పనిచేస్తున్న కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ షాక్‌తో చనిపోయిన పద్మ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సెంటర్ సిటీ ప్రధాన కార్యదర్శి భూపతి రమణారావు, సిఐటియు నాయకులు ఇ.వి.నారాయణ, జి.వెంకట్రావు, కె.దుర్గారావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.బాబురావు, శంకర్, జి.రాంబాబు, సూరిబాబు, పవన్ కుమార్, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పలు రోడ్లకు వెలంపల్లి శంకుస్థాపన

ప్రజాశక్తి - భవానీపురం : 42,43 డివిజన్లలో రూ.1.18 కోట్లతో నూతనంగా నిర్మించనున్న పలు రోడ్లకు మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ ఎంఎల్ఎ వెలంపల్లి శ్రీనివాసరావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, 42,43 డివిజన్ల కార్పొరేటర్లు పడిగపాటి చైతన్య రెడ్డి, బాపతి కోటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల భిక్షాటన

ప్రజాశక్తి - వన్ టౌన్ : మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా గురువారం పారిశుధ్య కార్మికులు భిక్షాటన చేశారు. వన్‌టౌన్ నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్షుడు ఆసుల రంగనాయకులు, నాయకులు విక్కీ, తుపాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భవానీల దీక్షల విరమణను పర్యవేక్షించిన చైర్మన్ కర్నాటి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : భవానీల దీక్షల విరమణలో భాగంగా గురువారం గిరిప్రదక్షిణలు చేశారు. భవానీల కోసం ఏర్పాటు చేసిన వైద్య సదుపాయాల గురించి విజయవాడ కనక దుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు ఆరా తీశారు. ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడ ఉన్న వైద్య సిబ్బందితో మాట్లాడారు. అనంతరం ఇరుముడి పాయింట్లను, హోమగుండాలు, అన్నదానం తదితరాలను పరిశీలించి అధికారులకు సూచనలిచ్చారు.

6న 'ఠాగూర్'లో మెగా ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 6వ తేదీ ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎంజి రోడ్డులోని ఠాగూర్ లైబ్రరీలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నారు. ఈ వైద్య శిబిరంలో విజయవాడలోని అమరావతి కంటి ఆసుపత్రి వారితో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించనున్నారు. వైద్యులు పలు సలహాలు, సూచనలు ఇవ్వనున్నారు. అలాగే దుహిత దంత వైద్యశాల వారిచే దంత పరీక్షలు, హియరింగ్ ఎయిడ్ సొల్యూషన్స్ వారిచే చెవుల వినికిడి టెస్టింగ్, మిత్ర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వారిచే బిపి, ఆర్‌బిఎస్, ఆర్థోపెడిక్, జనరల్ వైద్యం (రూ.5 వేల విలువైన వైద్య పరీక్షలు) ఉచితంగా అందించనున్నారు. ఈ సదావకాశాన్ని ఠాగూర్ లైబ్రరీ ఉద్యోగులు, సభ్యులు, ఇతరులు వినిగించుకోవాలని గ్రంథాలయ అధికారి రమాదేవి కోరారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి కష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ హాజరువుతారని తెలిపారు.

బ్రెయిలీ లిపితో అంధుల జీవితాల్లో వెలుగులు : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : అంధుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న బ్రెయిలీ లిపిని సద్వినియోగం చేసుకొని.. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. అంధుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి సందర్భంగా గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ బ్రెయిలీ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు.. విభిన్న ప్రతిభావంతులు, అధికారులతో కలిసి లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి.. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవద్ధుల సంక్షేమ శాఖ ఏడీ వి.కామరాజు, ఎన్ఎఫ్‌బీ ఉమ్మడి కష్ణా జిల్లా ప్రెసిడెంట్ హసీమ్, విజువల్లీ ఛాలెంజ్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దుర్గారావు, న్యూ లైఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, యువజన సంక్షేమ అధికారి శ్రీనివాస్, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తుదిదశకు అంబేద్కర్ స్మృతివనం పనులు

స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై శ్రీలక్ష్మి

ప్రజాశక్తి - విజయవాడ : స్వరాజ్య మైదానంలో జరుగుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతివనం పనులు తుదిదశకు చేరాయని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై శ్రీలక్ష్మి, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ఈ పనులను గురువారం వారు పరిశీలించారు. అధికారులకు కొన్ని సూచనలు చేశారు. నిర్మాణమైన మ్యూజియం, మినీ థియేటర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను స్వయంగా వీక్షించారు. ఈనెల 10 కల్లా అన్ని పనులు పూర్తిచేసి స్మృతి వనం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు మొదలు పెట్టాలని ఆదేశించారు.

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT, AT : HAYATHNAGAR
O.S.No: 524 OF 2020

BETWEEN;
V.Narsimha Reddy & others ...Plaintiffs
AND
Smt.Yerramsetty Rama Devi & Others ....Defendants

To,
Defendant No: 1.
Smt.Yerramsetty Rama Devi, W/o. Y.Venkateshwarlu ,Aged about 58 years, Occ: Housewife, R/o.H/o. C.H.Nageshwar Rao No.24-25-58, Near Sarabaiah Foundry, Vijayawada.

The above-mentioned Plaintiff has filed the present suit for Declaration of Registered Documents as null and void and not binding on plaintiffs against the Defendants. As per the orders passed by this Hon'ble court I am issuing this Publication in news paper to the Defendant No:1, Yerramsetty Rama Devi in the above Suit. *Hence* You are hereby required to appear before this Hon'ble court on **30-01-2024 at 10.30**A.M. either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

// By order of the Court //
M/s. P.SRIDHAR
K.LAVANYA
Advocates
11-13-43, Road No I,
Alakapuri Colony, HYDERABAD
Cell: 9848944637

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT VUYYURU.
E.P.NO. 48 OF 2014 IN O.S.NO. 114 OF 1986.

Between :-
Buragadda Krishna Mohana Rao and 2 others. .... . D.H.Rs
And
Fazulul Rub and 12 others. .... J.D.Rs
To
1. Smt. Riyathunnisa, W/o Late Fazulul Rab, Muslin, aged about 75 years, House wife, R/o Near Srinivasa Theator, Katuru Road, Vuyyuru Town, Vuyyuru Mandal, Krishna District, (J.D.R.No.9)
2. Kamar Sulthana, W/o Hamma Saheb, Muslin, aged about 42 years, House wife, R/o Near Srinivasa Theator, Katuru Road, Vuyyuru Town, Vuyyuru Mandal, Krishna District. (J.D.R.No.11)
3. Sajitha Begum, W/o Hamma Saheb, Muslin, aged about 48 years, House wife, R/o Near Srinivasa Theator, Katuru Road, Vuyyuru Town, Vuyyuru Mandal, Krishna District. (J.D.R.No.12)
4. Mobina Begum, W/o Mohammad Rafi, Muslin, aged about 45 years, House wife, R/o Near Srinivasa Theator, Katuru Road, Vuyyuru Town, Vuyyuru Mandal, Krishna District. (J.D.R.No.13)

Please take notice, that the D.H.R in the above E.P. filed the above E.P.NO.48 OF 2014, IN O.S.NO. 114 OF 1986 against J.D.Rs and whereas the Hon'ble court order notice to J.D.Rs.9,11,12 and 13 appearance in the above E.P.48/2014 and the above E.P. is posted on 12-02-2024 for your appearance, therefore make it convenient and appear in the above E.P. in person or through your advocate on 12-02-2024 at 10.30 A.M. sharp failing which court instate exparty.
Date of Hearing :12-02-2024.
Pandraju Rambabu,
Advocate. Vuyyuru.
Date. 20-12-2023

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
విజయవాడ బ్రాంచి ఆఫీసులు -
-బోడెమ్మ హోటల్ ప్రక్కన, బి ఆర్ పి రోడ్, 1 టౌన్.
-శ్రీ కృష్ణ నిలయం, బ్యాంక్ఆఫ్ బరోడా పైన, ఏలూరు రోడ్డు, గవర్నర్‌పేట.
- జమ్మిచెట్టు సెంటర్, మోడరన్ అకాడమీ కాలేజి ప్రక్కన, మొఘల్‌రాజపురం.
- # 43-144-5, ఫస్ట్‌ఫ్లోర్, పైపులరోడ్డు, రామాలయం గుడి ఎదురు, అజిత్‌సింగ్‌నగర్. ఫోన్ : 9121591614

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-01-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 720.0 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
VIJAYAWADA AREA CELL NO- 80088 12798

IN THE COURT OF THE V ADDL. DISTRICT JUDGE :: VIJAYAWADA
E.P. No. 119 /2022 in AOP. No : 16/2020

Between:
M/s . Shriram Transport Finance Company Ltd , Bhavanipuram Branch, Rep. by its Authorised Signatory/G.P.A. Holder, Sri. M.Venkateswara Rao ...DHR
AND
Nallani Chandra Sekhar & another ... JDR'S

To,
JDR No.1
Nallani Chandra Sekhar, S/o. Lakshmi Narayana, D.No:9-84-1, Gareveri Street, Kothapeta, Vijayawada.
JDR No.2
Chukkapalli Venkateswara Rao, S/o. Eswara Rao, D.No: 5-6-59/27A, Rajeevsharma Colony, Lambadipeta, Vijayawada.

Please take notice that the above E.P. had filed for recovery of E.P. amount and the Hon'ble court ordered notice to you and posted the E.P. to 05.02.2024 for your appearance. So you are hereby requested to appear before the above Hon'ble court on 05.02.2024 at 10.30 A.M., in person or through your advocate , failing which the matter will be decided in your absence.
(By order of the Hon'ble Court)
Puli. Srinivasa Rao,
Puli. Sobha Rani,
Advocates,
41-20/5-55, Kalpana Prints Road, Krishna Lanka, Vijayawada-520013
CELL : 9553527999

IN THE COURT OF THE V ADDL. DISTRICT JUDGE :: VIJAYAWADA
E.P. No. 25 /2023 in AOP. No : 1452/2015

Between:
M/s . Shriram Transport Finance Company Ltd, Bhavanipuram Branch, Rep. by its Authorised Signatory/G.P.A. Holder, Sri. M.Venkateswara Rao ...DHR
and
Kesana Mangatayaru & another ...JDR'S

To,
JDR No.1
Kesana Mangatayaru, W/o. Ramesh, Age 41 Years, D.No: 76-14-54/2, Police Officers Colony, Priyadharshini Colony, Bhavanipuram,Vijayawada, Krishna Dist.

Please take notice that the above E.P. had filed for recovery of E.P. amount and the Hon'ble court ordered notice to you and posted the E.P. to 05.01.2024 for your appearance. So you are hereby requested to appear before the above Hon'ble court on **05.01.2024** at 10.30 A.M., in person or through your advocate , failing which the matter will be decided in your absence.
(By order of the Hon'ble Court)
Puli. Srinivasa Rao,
Puli. Sobha Rani,
Advocates,
41-20/5-55, Kalpana Prints Road, Krishna Lanka, Vijayawada-520013
Cell : 9553527999

ప్రకటన

నా క్లయింటు గొర్రెల హరిప్రియ, భర్త. సతీష్ కుమార్, డి.నెం. 21-10/2-41, బుడమేరు మధ్యకట్ట, కె.ఎల్.రావు నగర్, విజయవాడ వారి తరపున లీగల్ ప్రకటన.. నా క్లయింటు అయిన గొర్రెల హరిప్రియకు చెందిన కోటక్ మహీంద్ర బ్యాంక్, గవర్నర్పేట బ్రాంచ్ అకౌంట్ నెం. 5612304966కు చెందిన బ్యాంకు ఖాళీ చెక్స్ నెం. 00 000 1, 00 000 3, 00 000 5 నుండి 10 వరకు గల చెక్స్ మరియు ఖాళీ సంతకాలు మాత్రమే చేసిన ప్రామిసరీ నోట్లు 12 మా క్లయింటు ఇంటి వద్ద నుండి దొంగిలించడం ద్వారా లేదా నా క్లయింటు ఆఫీస్ నుండి ఇంటికి వచ్చే క్రమంలో కాని ఎక్కడ అయిన పొగొట్టు కోవడం ద్వారా అయిన వాటిని అక్రమంగా పొంది వాటిని ఉపయోగించి లబ్ధి పొందాలనే ఉద్దేశ్యంతో వాటిని ఉపయోగించి ఏ విధమైన సివిల్, క్రిమినల్ కేసులు వేసి అక్రమంగా డబ్బులు పొందాలి అని ప్రయత్నించిన యెడల అవి మా క్లయింటును బైండు చేయజాలవు. అట్లు ఎవరైనా ప్రయత్నించిన యెడల వారిపై మా క్లయింటు తీసుకునే చట్టపరమైన చర్యలకు బాధ్యులు అగుదురు. సదరు పై తెలిపిన ప్రామిసరీ నోట్స్, చెక్స్ ఉపయోగించి అక్రమంగా డబ్బులు వసూలు చేయుటకు లేదా మా క్లయింటును ఇబ్బంది పెట్టుటకు చూసినట్లయితే అట్టివారిపై క్రిమినల్, సివిల్ చర్యలు తీసుకొనబడును. సదరు నోట్స్, చెక్స్ ఎవరికైనా దొరికిన యెడల మా క్లయింట్ అడ్రసుకు అందజేయగలరు.

చిన్నపురెడ్డి రవి, అడ్వకేట్
41-23/5-53, ఫీడర్ రోడ్డు,
విజయవాడ కృష్ణలంక, విజయవాడ-13.

IN THE COURT OF THE HON□BLE III ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
E.P. No. 118/2022 in O.S. No. 125/2020

Between :
1. Munnangi Sambasiva Reddy
2. Munnangi Raja Sekhar Reddy
3. Koppula Rajya Lakshmi
4. Koppula Vijaya Lakshmi
.... Decree Holders
AND
1. Smt. Vemula Sunitha
2. Vemula Ankeswara Rao
.... Judgment Debtors

సేల్ ప్రకటన

కృష్ణాజిల్లా, నున్న సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా, విజయవాడ తాలూకా, పాతపాడు గ్రామంలో గల ఆస్తికి జెడిఆర్స్‌కి సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు కలిగి, ఈ దావా బాకీ క్రింద ఫైలు జప్తు కాబడి, ఈ ఇ.పి. బాకీ క్రింద ది. 24-1-2024వ తేదీన ఉదయం 10-30 గం.లు లగాయతు వేలము జరుపబడును.
ఆర్.ఎస్.నెం. 373/3 రు దాఖలా ఎ.1-00 సెంట్ల వ్యవసాయ భూమికి గల ఆస్తికి హద్దులు :
తూర్పు : డి.హెచ్.ఆర్. యొక్క మిగులు భూమి.
దక్షిణం : డి.హెచ్.ఆర్. యొక్క మిగులు భూమి
పడమర : చిన్నా తిరుపతయ్య భూమి
ఉత్తరం : చిగులూరి శ్రీలక్ష్మి భూమి కొంతవరకు మరియు మిరియాల సాంబయ్య మరియు ఇతరుల భూమి కొంతవరకు.
డి.హెచ్.ఆర్.వాల్యూ : రూ.40,00,000/-లు
అమీనా వాల్యూ : రూ.43,00,000/-లు
ఈ ఆస్తి మొత్తము పూర్తిగా వేలం జరుపవలెను. ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు ఏమీ లేవు. యం.సి.దాఖలా ఎట్టి బకాయిలు లేవు.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు
అన్నపురెడ్డి శ్యామసుందరరెడ్డి
అడ్వకేట్,
డోర్ నెం. 24-3-47, ఫ్లాట్ నెం. 108,
సిద్ధార్థ అపార్ట్‌మెంట్స్, ఐనాక్స్ థియేటర్ ప్రక్కన,
గాంధీనగర్, విజయవాడ - 520003.
సెల్ నెం : 89774 78899

IN THE COURT OF THE V ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
E.P.NO.450/2023 IN O.P.NO.559/2019

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., D.No.27-12-34, 4th Floor, BSN Reddy Complex, Beside Kiran Traders, Gudavalli Vari Street, Governorpeta, Vijayawada.
Rep by its Senior Collection Manager & Power of attorney holder K. Srinu S/o. Polaiah .... DHR
V/S
Masimukku Srinivasa Rao & another ... JDR's
JDR No.1:
Masimukku Srinivasa Rao, S/o Sambasiva Rao, D.No.24-61-13A, 3rd Line, Near Sakambari Street, Bavajipeta, Gandhi Nagar, Vijayawada-520003.

JDR-1 కు నోటీసు

పై నెంబరు ఇ.పి.ని అవార్డు అమలు నిమిత్తము డిహెచ్ఆర్ మీ పై పిటీషన్‌ను దాఖలు చేసియున్నారు. పై పిటీషన్‌లో జేడీఆర్ నెం.1 అయిన మీరు ది.11-01-2024న ఉదయం గం. 10.30 ని.లకు మీరు గానీ, మీ తరపు వకీలు గారి ద్వారా గానీ హాజరు కావలెను. అట్లు హాజరు కాని పక్షంలో మీపై పరోక్షంగా తీర్మానింపబడును.

/// మహారాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
వాయిదా తేది: 11-01-2024
పి.యం. వలిఖాన్, అడ్వకేట్
విజయవాడ

లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వారసత్వాన్ని కొనసాగింపులో భాగంగా పట్టుదలతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రూ 3 వేల రూపాయల పింఛన్లు అందజేస్తున్నారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. గురువారం అవనిగడ్డ పంచాయతీ కార్యాలయం వద్ద కొత్తగా మంజూరైన పెన్షన్ దారులకు రూ 3 వేల రూపాయల పింఛన్ అందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రమేష్ బాబు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం జగన్ మోహన్‌రెడ్డి వాగ్దానాలను నిలబెట్టుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రూ 3 వేల పింఛన్ తో పాటు మంజూరు పత్రాలు అందజేశారు. ఎంపీపీ తుంగల సమితి దేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కుప్పిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ గో రుముచ్చు ఉమా, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఎం మర్యాదదేవి, తాసిల్దార్ ఎల్ వి ఎస్ రామకష్ణ, పులిగడ్డ, దక్షిణ చెరువు లంక కామకోటిపురం సర్పంచులు దాసరి విజయ్‌కుమార్, సనకా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడిముక్కల ఉన్నత పాఠశాల దగ్గర జరిగిన కార్యక్రమంలో పామర్రు ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ లబ్ధిదారులకు మూడు వేల రూపాయలు పంపిణీని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కుల మతాలకతీతంగా అందరికీ పెన్షన్ అర్హులకు అందజేస్తుందని ఆయన అన్నారు. లంకపల్లి, మంటాడ, తాడంకి, కష్ణాపురం తదితర గ్రామాల లబ్ధిదారులకు పెన్షన్ అందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజ్యలక్ష్మి, ఇన్చార్జ్ ఎండిఓ వెంకటేశ్వరరావు, మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేదసుప్రజ, మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, కార్యదర్శులు సునీత విద్యాధర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడు మండలం మండల పరిషత్ కార్యాలయం వద్ద పెన్షన్ పెంపు కార్యక్రమంలో పెనమలూరు శాసనసభ్యులు పార్థసారథి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మెంబర్ బాకీ బాబు, కంకిపాడు సర్పంచ్ బాకీ రమణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.. **ప్రజాశక్తి కోడూరు :** కోడూరు మండల వ్యాప్తంగా మంజూరైన 124 నూతన పెన్షన్లను అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయం వద్ద ఎంపీడీవో ఆర్ శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, కోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్న షైనీ, ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ పరిసే పలువురు ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది

ప్రజాశక్తి-పమిడిముక్కల : గ్రామాభివద్ధిలో పాఠశాల అభివద్ధిలో సహాయం చేస్తున్న పూర్ణచంద్ర అభినందనీయమని పెనుముచ్చ గ్రామ సర్పంచ్ దండమూడి అచ్చి మాంబ అన్నారు. గురువారం పమిడిముక్కల మండలంలోని పెనుముచ్చ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో భోజనం చేయడానికి ప్లేట్లు, పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివద్ధికి, పాఠశాల అభివద్ధికి పూర్ణచంద్ర సహకారం మరువలేనిదన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మవ్వా రాము, రుద్రమ్మ, బాగోలు కుమార్ పాల్గొన్నారు.

సభకు వెళ్లే వాహనాలకు జెండా ఊపి ప్రారంభిస్తున్న దృశ్యం

జయహో బిసికి తరలిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి - గుడివాడ : వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో టీడీపీ బీసీ నాయకులు, కార్యకర్తలు మంగళగిరిలో జరిగిన బీసీ జయహెూ సభకు భారీ సంఖ్యలో బయలుదేరిన వాహనాలకు టిడిపి పట్టణ అధ్యక్షుడు డి రాంబాబు జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మజాడ నాగరాజు, తుమ్మలపల్లి సర్పంచ్ రాధాకష్ణ, దేవరపల్లి కోటి, సాంబయ్య, మసిముక్కు వేణు, పగడాల శ్రీనివాసరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్ నిర్మాణం ప్రారంభం

ప్రజాశక్తి-ఘంటసాల : జగనన్న లే అవుట్లలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కషి చేస్తున్నట్లు ఘంటసాల జడ్పీటీసీ సభ్యులు తుమ్మల మురళీకష్ణ పేర్కొన్నారు. మండల పరిధిలోని తాడేపల్లి లే అవుట్ అభివద్ధికి ఎన్.ఆర్‌ఈ.జి.ఎస్ పథకం కింద 6 లక్షల నిధులతో లే అవుట్ లోకి వెళ్లేందుకు వీలుగా సీసీ రహదారి నిర్మాణ పనులను గురువారం జడ్పీటీసీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిహెచ్.వి ఎస్.నాగమణి, సచివాయల ఇంజనీరింగ్ అసిస్టెంట్ తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయ ఉద్యోగుల మండల కమిటీ నియామకం

ప్రజాశక్తి-ఘంటసాల : ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(384/2022) కష్ణా జిల్లా అధ్యక్షులు జి గోపీచంద్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి "ఘంటసాల మండల కమిటీ" ని గురువారం ప్రకటించారు. మండల అధ్యక్షులుగా ఏ లక్ష్మి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా జి గిరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివ తేజ, కోశాధికారిగా లత, అసోసియేట్ ప్రెసిడెంట్ మౌనిక, జాయింట్ సెక్రటరీలుగా సునీత, నాగ బాబు, కార్య నిర్వాహక సభ్యులుగా తేజస్విని, శివ, జయంత్ తో కూడిన 10మంది సభ్యుల మండల కమిటీనీ నియమించారు. జిల్లా అధ్యక్షులు జి గోపిచంద్ నియామక పత్రాన్ని కమిటీ సభ్యులుకి అందించారు.

ఆరోగ్యశ్రీ వైద్య సేవలు ప్రారంభం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక నాగవరప్పాడు సెంటర్లోని పెలికాన్ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ వైద్య సేవలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభమైన పెలికాన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎలమంచిలి రోజా ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ డిఎస్పి శ్రీకాంత్, ఐ ఎం ఏ అధ్యక్షులు డాక్టర్ పాలడుగు వెంకటరావు, పట్టణ వైసిపి అధ్యక్షులు గొర్ల శ్రీను, నాయకులు మండలి హనుమంతరావు, మెరుగుమాల కాళీ, గొల్ల రామకష్ణ, పాలడుగు రాంప్రసాద్, ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయురాలికి సత్కారం

ప్రజాశక్తి-గన్నవరం : ముస్తాబాద్ నవభారత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జాకీర సుల్తానాని గురువారం పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆధ్వర్యంలో సత్కరించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విసిఎస్ అండ్ టి ఏ గవర్నింగ్ బాడీ సభ్యులు తాళ్లూరి శ్రీనివాసరావు, తాళ్లూరి లక్ష్మి., పాఠశాల కరస్పాండెంట్ షేక్ ఇమామ్, ఉపాధ్యాయులు షేక్ హసీనా పాల్గొన్నారు

శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఏ ఉదయభాను

వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివద్ధికి ఎంతో కషి చేస్తుందని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. మండలంలోని నవాబుపేట గ్రామం నందు నూతనంగా నిర్మించనున్న శ్రీ దేవీ భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం శంకుస్థాపన కార్యక్రమం ఆయన నిర్వహించారు .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తోందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణానికి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా పది లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పెనుగంచిప్రోలు మండల వ్యాప్తంగా అత్యధికంగా నవాబుపేట గ్రామ ప్రజలకు జగనన్న ఇల్లు కేటాయించడం జరిగిందన్నారు.

భూహక్కు చట్టంతో రైతులకు ఇబ్బందులు : రైతుసంఘం

ప్రజాశక్తి - గుడివాడ : భూమి హక్కుల చట్టం అక్రమాలకు పట్టం కాకూడదని ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి వై కేశవరావు పేర్కొన్నారు. రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్లో వచ్చినటువంటి తుఫాను వలన జరిగిన నష్టాన్ని పరిశీలిస్తే తుఫాను వర్షం కన్నా మురుగు కాలువల నిర్మాణం సరిగా లేనందున జరిగినటువంటి ముంపు నష్టమే అధికంగా ఉందన్నారు. కాబట్టి రానున్న వేసవికాలంలో ఈ మురికి కాలువలలో పేరుకుపోయిన తూడు తొలగించాలని కోరారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కేవలము న్యాయవాదులకే నష్టం కాదని, రైతులకు కూడా ఆస్తిపరమైన వివాదాలను పరిష్కరించుకోవడంలో కింది కోర్టులన్నీ కూడా రద్దయి తాలూకా కోర్టు, జిల్లా కోర్టు వాటి స్థానంలో జిల్లా స్పెషల్ కోర్టులు, రెవెన్యూ కోర్టులు వస్తాయని అందులో తేలకపోతే మళ్ళీ హైకోర్టుకు వెళ్లాలంటే సన్నకారు రైతులకి చాలా ఇబ్బందిగా ఉంటుందన్నారు. భూమి మీద పూర్తి హక్కులు తొలగిపోయే పరిస్థితి ఉంటుందన్నారు. అందువలన బ్యాంకుల్లో రుణాలు ఇవ్వడంలో కూడా చాలా ఇబ్బంది ఉంటుంది కాబట్టి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ లో కొన్ని సెక్షన్ తప్పనిసరిగా సవరించి రైతులకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, రైతు సంఘం సీనియర్ నాయకులు నీలం మురళీకష్ణా రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సొంటి ఉమామహేశ్వరరావు, నాగినేని కష్ణా రావు, సిహెచ్ శ్రీహరి, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వై కేశవరావు

ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా : పేర్ని

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : నూతన అదనపు 8 ఎం.వి.ఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుతో మచిలీపట్నం పరిధిలోని 15 వార్డుల ప్రజలకు నాణ్యమైన విద్యుత్ పొందడమేకాక, గహ అవసరాలకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉంటుందని మాజీ మంత్రి, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) పేర్కొన్నారు.గురువారం స్థానిక బాస్కరపురం 33 / 11 కె వి సబ్‌స్టేషన్ లో ఆంధ్రప్రదేశ్ సెంటర్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నూతన 8 ఎం.వి. ఏ, పవర్ ట్రాన్స్ఫర్మర్ ను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక రాము, మచిలీపట్నం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి, పేర్ని వెంకట్రామయ్య (నాని), పలువురు కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు. మాజీ కౌన్సిలర్ 11 వ డివిజన్ ఇంచార్జ్ గూడవల్లి నాగరాజు (జీ ఎన్ ఆర్),12 వ వార్డు ఇంచార్జ్ బందెల థామస్ నోబుల్, శీలం బాబ్జీ, పడమట రమేష్ పాల్గొన్నారు.

జోసఫ్ తంబి చిత్రపటం ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని పెద్ద అవుటపల్లి గ్రామంలో త్వరలో జరగబోవు బ్రదర్ జోసఫ్ తంబి 79వ వర్ధంతి మహోత్సవాల సందర్భంగా ఏలూరుకు చెందిన విజ్ఞాన నిలయం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిలాసఫీ అండ్ రిలీజియన్ ప్రెసిడెంట్ రెవరెండ్ ఫాదర్ చిన్ని పోలిశెట్టి తంబి చిత్ర పటానికి తీర్థాలతో ఆశీర్వదించి పతాకావిష్కరణ చేశారు. విచారణ సంఘ పెద్దలు, గురువులు, మఠవాసులు,కన్యాస్త్రీలు, జోసఫ్ తంబి పుణ్యక్షేత్రంలో గుమిగూడి బ్రదర్ జోసఫ్ తంబిచిత్ర పటాన్ని పెద్ద అవుటపల్లి గ్రామంలోని పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గురువులు పూజా వస్త్రాలు ధరించి కళా వేదిక వద్ద దివ్య పూజా బలిని సమర్పించారు. ఈ సందర్భంగా ఫాదర్ చిన్ని పోలిశెట్టి మాట్లాడుతూ ఈనెల 13 నుండి 15 వరకు బ్రదర్ జోసఫ్ తంబి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్ పాలడుగు జోసఫ్, ఫాదర్ ప్రవీణ్ గోపు, ఫాదర్ అభిలాష గోపు, ఫాదర్ కిషోర్ కచ్చ ఫాదర్ రవి మద్దాల, ఫాదర్ జయప్రసాద్ దిరిశం పాల్గొన్నారు.

ఉపాధి హామీ అమలులో రెండో స్థానం

- కృష్ణాజిల్లా కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఉపాధి హామీ పనుల అమలులో జిల్లా రెండవ స్థానంలో నిలిచిందని కృష్ణా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఉన్నతాధికారులకు తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైద్య ఆరోగ్యం కుటుంబ సంక్షేమం జగనన్న ఆరోగ్య సురక్ష స్త్రీ శిశు సంక్షేమం అంగన్ వాడి కేంద్రాల నిర్వహణ, రీ సర్వే అసైన్డ్ భూములు, తుఫాను సహాయక కార్యక్రమాలు, ఉపాధి హామీ, జలజీవన్ మిషన్ తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ నగరంలోని వారి ఛాంబర్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ లో పాల్గొని మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో ఆమోదించిన 68 లక్షల పని దినాలకు గాను 65.70 లక్షల పని దినాలు కల్పించి 96.61 శాతం సాధించి రెండవ స్థానంలో నిలిచిందన్నారు. అలాగే జిల్లాలో 43,845 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి నూరు పని దినాలు చొప్పున పని దినాలు కల్పించాలన్నది లక్ష్యం కాగా ఇప్పటివరకు 10,323 కుటుంబాలకు నూరు పని దినాలు కల్పించి 23.54 శాతంతో నాలుగో స్థానంలో నిలిచిందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఏ, డ్వామా పిడి లు పిఎస్ఆర్ ప్రసాదు, సూర్యనారాయణ, డిఎంహెచ్వో డాక్టర్ గీతాబాయి, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రావణ్ కుమార్, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్, ఐ సి డి ఎస్ పి డి సువర్ణ, సర్వే భూ రికార్డుల ఏడి వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి పాల్గొన్నారు.

చల్లపల్లిలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ- భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నారాయణ రావు నగర్ 67వ బూత్ పరిధిలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల. శివ, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న , పట్టణ అధ్యక్షులు షేక్ నబి, రాష్ట్ర టిడిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి మోర్ల. ప్రసాద్, తోట సంధ్యారాణి, పాల్గొన్నారు

మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి-గంపలగూడెం: జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక తోటమూలలో ఉన్న జీవి అకాడమీలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంతరం సీనియర్ విశ్రాంత ఉపాధ్యాయురాలు తాళ్లూరి లిల్లీ పుష్పం మాట్లాడుతూ విద్యా విస్తరణలో మహిళా ఉపాధ్యాయులకు ప్రత్యేక స్థానం ఉన్నట్లు వివరించారు. ప్రతి ఉపాధ్యాయురాలు బాధ్యతగా పనిచేస్తూ, ఈ సమకాలీన సమాజంలో గుర్తింపు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమీ చైర్మన్ గోపీచంద్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, హెచ్ఓడి కల్పన పాల్గొన్నారు. ముందుగా సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

టిడిపి కార్యకర్తలపై కేసు

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో బుధవారం ఎంపి కేశినేని నాని వర్గానికి, కేశినేని చిన్ని వర్గానికి మధ్య జరిగిన గొడవలో తిరువూరు ఎస్సై సతీ ష్ గాయాలకు కారణమైన 34 మంది టిడిపి కార్యకర్తలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారిలో 10 మందిని అరెస్టు చేసి స్థానిక కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించగా నూజివీడు సబ్ జైల్ కు తరలించినట్లు చెప్పారు. మిగిలిన వారిని త్వరలోనే అరెస్టు చేస్తామని చెప్పారు.

ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ప్రజారోగ్యానికి అుత్యంత ప్రాధాన్యమిస్తూ డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీకి ఊపిరిలూదిన

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ హాస్పటల్ నందు పట్టణంలోని 6, 9 సచివాలయ పరిధిలోని లబ్ధిదారులకు ఉదయభాను ఆరోగ్య శ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఆరోగ్యశ్రీ క్రింద ఉచిత వైద్యసేవలు పొందడం ఎలా అనేదానిపై ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితర అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

యుటిఎఫ్ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలు మండల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర

క్యాలెండర్, డైరీ లను విద్యాశాఖ కార్యాలయంలో గురువారం విద్యా శాఖాధికారి రవీంద్ర నాయక్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు జిలానీ, సుబ్రమణ్యం స్వామి, ప్రైమర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కొండలరావు సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఆమోద గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత కొండలులరావు సేవలు స్ఫూర్తిదాయకమని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని ఆటో నగర్ సమీపంలో ఆమోద ఐరన్ అండ్ స్టీల్స్ గ్రూప్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర సందర్భంగా కృతజ్ఞత ఆరాధన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ కొండలరావు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. పారిశ్రామికవేత్తగా ఆయన నిర్మించిన పరిశ్రమల ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పించడం ఆదర్శనీయమన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు స్థాపించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

భారతీయ తత్వశాస్త్ర శిఖరం సచ్చిదానందమూర్తి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

మనసులోతుల్లో తలెత్తే వేదనలకు కారణాలు, సమాధానాల వెతుకులాటను బాధ్యతగా చేపట్టి చివరిదాకా కొనసాగించిన తత్వవేత్త కొత్త సచ్చిదానందమూర్తి అని ప్రముఖ రచయిత యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అన్నారు. 34వ విజయవాడ పుస్తక మహోత్సవం ఎనిమిదో రోజు గురువారం కేతు విశ్వనాథ రెడ్డి సాహిత్యవేదికపై తత్వవేత్త పద్మవిభూషణ్ కొత్త సచ్చిదానందమూర్తి రచించిన కారుమబ్బులు వ్యాససంపుటిని ఆయన ఆవిష్కరించారు.

కారుమబ్బులు వ్యాస సంపుటిని ఆవిష్కరిస్తున్న యార్లగడ్డ

తన మనసులో తలెత్తిన ప్రశ్నలకు సమాధానాలు వెతుకుతూ ఆ ప్రయత్నంలో చిన్నవయసులోనే ప్రపంచంలోని ప్రధాన తాత్విక చింతనలన్నిటినీ అధ్యయనం చేసిన వాటిని అందరికీ అర్థమయ్యే రీతిలో రచించి, బోధించిన సచ్చిదానందమూర్తి జాతి గర్వించదగిన తత్వవేత్త అని ఆయన చెప్పారు. సచ్చిదానంద మూర్తి విశిష్టతను, రచనలను నేటి తరానికి పరిచయం చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండలి బుద్ధప్రసాద్ అన్నారు. అధ్యాపకునిగా, తత్వవేత్తగా, వ్యక్తిగా సచ్చిదానందమూర్తి విశిష్టతను ఆయన సభకు వివరించారు. సచ్చిదానందమూర్తి రచనలన్నిటినీ పునర్ముద్రించే పని జరుగుతోందన్నారు. సిద్దార్థ ఆర్ట్స్ కాలేజి ప్రిన్సిపాల్ జంపాల రాజేష్ సభకు అధ్యక్షత వహించారు. డా.వెలగా జోషి, ప్రొఫెసర్ కొత్త రమేష్, డా గుమ్మా సాంబశివరావు, డా. సురేంద్ర సభలో పాల్గొన్నారు.

హిందీలోకి అనువాదాలు పెరగాలి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ఇతర భాషల్లోకి తెలుగులోకి అనువాదాల కన్నా, తెలుగులోంచి ఇతర భాషల్లోకి ముఖ్యంగా హిందీలోకి అనువాదాలు పెరగాలని ప్రముఖ రచయిత యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ చెప్పారు. 34వ విజయవాడ పుస్తక మహోత్సవం ఎనిమిదో రోజు గురువారం కేతు విశ్వనాథ రెడ్డి సాహిత్యవేదికపై నిర్వహించిన కార్యక్రమంలో సాహిత్య అకాడమీ అవార్డు పొందిన దేవీప్రియ తెలుగు కవిత్వం 'గాలి రంగు' పుస్తకానికి హిందీ అనువాదం 'హవా కా రంగ్' ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగులో జరుగుతున్న అద్భుతమైన సాహిత్య సష్టిని దేశమంతటికీ చేర్చాల్సిన బాధ్యత కూడా తెలుగువాళ్లే తీసుకోవాలన్నారు. హిందీ అకాడమీ అధ్యక్షులు పేరిశెట్టి శ్రీనివాసరావు కవిత్వ తీరుతెన్నులు భారతీయ కవిత్వంలో వస్తున్న మార్పుల గురించి మాట్లాడారు. అనువాదం అంటే రెండు భాషాసమాజాల మధ్య సేతువుగా పనికి వస్తుందన్నారు. బండ్ల మాధవరావు సభకు అధ్యక్షత వహించారు. వెన్నా వల్లభరావు, కొచ్చెర్లకోట వెంకట సుబ్బారావులు సభలో పాల్గొన్నారు.

తెలుగు కవులకు సోమేపల్లి లేని లోటు తీర్చలేనిది

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: కవిగా తన సాహిత్య ప్రయ్యాణాన్ని ప్రారంభించి, సంపాదకుడుగా కవిత్వ దోహదకారిగా సోమేపల్లి తెలుగు యువకవులకు అండగా నిలిచారని కవి చలపాక ప్రకాష్ అన్నారు. 34వ విజయవాడ పుస్తక మహోత్సవం ఎనిమిదో రోజు గురువారం కేతు విశ్వనాథ రెడ్డి సాహిత్యవేదికపై సోమేపల్లి వెంకట సుబ్బయ్య సంస్మరణ సభ నిర్వహించారు. కవిగా తాను వెలుగులోకి రావడం కన్నా, పలువురు కవులను వెలుగులోకి తేవడానికే ఆయన ప్రాధాన్యతనిచ్చారని ఆయన వివరించారు. ఈ సభలో పుస్తక మహోత్సవ సంఘం అధ్యక్షులు మనోహర్ నాయుడు, గోళ్ల

మాట్లాడుతున్న ప్రకాష్

నారాయణరావు, ఆంజనేయరాజు, శ్రీవశిష్ఠ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి నరసింహారావు మృతి

ప్రజాశక్తి-నందిగామ: రిటైర్డ్ బ్యాంకు ఆఫీసర్, నందిగామ పట్టణానికి చెందిన యరగొర్ల నరసింహారావు (74) గురువారం మృతిచెందారు. నరసింహారావుకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. నరసింహారావు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగిగా అవనిగడ్డ, విజయవాడ, నరసరావుపేట,కోదాడ, కంచికచర్ల, జగ్గయ్యపేట, నందిగామ తదితర బ్రాంచిలలో పని చేసి రిటైర్డ్ అయ్యారు. పలుచోట్ల ఉచిత వైద్య శిబిరాలు,

చలివేంద్రాలు నిర్వహించి ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. యరగొర్ల నరసింహారావు మతి పట్ల నందిగామ ఎంఎల్‌ఎ మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎంఎల్సి మొండితోక అరుణ్‌కుమార్, మాజీ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య, సిపిఎం నాయకులు కటారపు గోపాల్, సయ్యద్ ఖాసిం, జర్నలిస్టు నాయకులు ఆకుల వెంకట నారాయణ తదితరులు నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: రెవెన్యూ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం కేలండర్‌ను ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ మేరకు గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయులో రామకృష్ణారెడ్డిని రెవెన్యూ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జ్యోతుల సూరిబాబు తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ జేఏసీ చైర్మన్ వివిఎస్ దివాకర్, ప్రధాన కార్యదర్శి సురేంద్ర, కోశాధికారి బి.లక్ష్మీదేవి, ఉపాధ్యక్షులు వెంకటేష్, కార్యనిర్వాహక కార్యదర్శి ఎ.రాజేశ్వరి, ఈసి మెంబర్ జి.శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

గులాబీల ప్రదర్శన ప్రారంభం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఆంధ్రా నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్, రోజ్ సొసైటీ సంయుక్తంగా ఏర్పాటుచేసిన గులాబీ ప్రదర్శనను గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పూల మొక్కల పెంపకం సజనాత్మక కళ అన్నారు. అందమైన పూల వర్ణాలతో పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది అందమైన సమాజం లక్ష్యంగా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా గులాబీల ప్రదర్శన నగరంలో ఏర్పాటుచేయడం అభినందనీయమని తెలిపారు. ఇటువంటి ప్రదర్శన ఏర్పాటుచేసిందుకు సహకరించిన ఆంధ్రా నర్సరీ ఫార్మర్స్ అసోషియేషన్ కషిని కొనియాడారు. ఆంధ్రా నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దండా వీరాంజనేయులు, ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మొక్కలపై అవగాహన కల్పించడంతో పాటు, మొక్కలను ఏవిధంగా పెంచాలో తెలియచేడమే ప్రధాన ఉద్దేశంగా నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ కషి చేస్తుందన్నారు. అలాగే విజయవాడ నగరంలో ఏర్పాటుచేసిన గులాబి మొక్కల ప్రదర్శనతో పాటు, హార్టి కల్చరల్ షోలో తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. గులాబీ మొక్కలతో పాటు అందమైన వివిధ రకాలైన మొక్కలను ఈ ప్రదర్శనలో

మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

ఉంచినట్లు తెలిపారు. అలాగే ఇక్కడ ప్రదర్శన జరిగే రోజులలో ప్రదర్శనలోని ఆంధ్రా నర్సరీ ఫార్మర్స్ స్టాల్ వద్ద 'క్యూ అర్ కోడ్ను స్కాన్ చేయాల్సి ఉంటుందన్నారు. దీని ద్వారా ప్రతి గంట గంటకు లక్కీ డ్రా నిర్వహించి విజేతలైన వారికి బహుమతులనే అందచేయనున్నట్లు తెలిపారు. అలాగే ప్రదర్శనకు హాజరైన ప్రతి ఒక్కరికీ మొక్కలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తొలిరోజు నిర్వహించిన ఆంధ్రా నర్సరీ ఫార్మర్స్ లక్కీ డ్రాలో ఎం.శ్రేష్ట, డి.ప్రీతిక. వాణ విజేతలుగా నిలిచారని తెలిపారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.వి. సత్యనారాయణ, సెక్రటరీ శ్రీనివాసరావు, ట్రెజరర్ కిషోర్ కుమార్. కిరణ్ కుమార్. లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాకు అనుమతివ్వాలని వినతి

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి హాజరై అయ్యేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ మండల సీఐటీయూ కార్యదర్శి దారా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం కార్మికులు మండలి విద్యాశాఖాధికారి రవీంద్రనాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.